



నల్లగొండ

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 03, మార్చి 2026 | 16 పేజీలు


# కాసుల.. కక్కుర్తికి

## సఫాయి కర్మచారులు బలి.!..

**సూర్యాపేట బ్యూరో మార్చి 2 (ప్రభాతవార్త) :** సూర్యాపేట జిల్లా మోతె మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న సఫాయి కర్మచారుల వేతనాల చెల్లింపులో మండల అధికారి కాసుల కక్కుర్తి వల్ల నెలలు తరబడి జీతాలు లేక ఇల్లు కడవడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, కార్మికుల ఖాతాల్లోకి చేరకపోవడం వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత కోసం ఒక్కో పాఠశాలకు ఒక సఫాయి కర్మచారుని రోజు వారి వేతనం కింద నియమించారు. 30 మందికి లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో నెలకు రూ.3,000, అదేవిదంగా 31 మందికి పైబడిన చోట రూ.6,000 చొప్పున చెల్లింపులు జరుగుతున్నాయి. అయితే ఈ మొత్తాలు మూడు నుంచి ఆరు నెలలకు ఒకసారి విడుదలవుతున్నప్పటికీ, సంబంధిత కార్మికుల ఖాతాల్లో జమ కావడంలో జాప్యం జరుగుతోందని బాధితులు వాపోతున్నారు.

**కమీషన్ల కోసమే ఆలస్యం :**

ప్రభుత్వం నేరుగా కార్మికుల ఖాతాల్లోకి జమ చేయకుండా మండల అధికారి ఖాతాలో నిధులు జమవుతుండగా, అక్కడి నుంచి వ్యక్తిగత ఖాతాలకు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. కానీ పలుమార్లు విజ్ఞప్తి చేసినా చెల్లింపులు జరగలేదని సఫాయి కర్మచారులు చెబుతున్నారు. ఈ జాప్యంపై ప్రశ్నించగా

- వేతనాలు విడుదలైనా ఖాతాల్లో జమ కాని దుస్థితి ..
- మోతె మండల కార్యాలయంలో వివాదాస్పద వ్యవహారాలు...
- ఔట్సోర్సింగ్ ఉద్యోగికి అందలం.?..
- ఆ అధికారి రూటే సప "రేటు"...
- సెలవులో ఉన్న మహిళ ఉద్యోగికి జీతం చెల్లింపు..?

2 లో..

**డెలివరీ పేరుతో బహిరంగ దోపిడీ**

**ప్రశ్నిస్తే బెదిరింపులు**

**ఫిర్యాదులు ఉన్నా స్పందించని అధికారులు**

**ప్రజల్లో తీవ్ర ఆగ్రహం**

**భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి పట్టణంలో గ్యాస్ ఏజెన్సీల అక్రమ వసూళ్లు బహిరంగంగాకొనసాగుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన గ్యాస్ సిలిండర్ ధర రూ.907గా ఉండగా, స్థానికంగా రూ.950 నుంచి రూ.970 వరకు వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. డెలివరీ చార్జీల పేరుతో అదనపు డబ్బులు వసూలు చేస్తూ ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్యాస్ అవసరం తప్పనిసరి కావడంతో ప్రజలు గత్యంతరం లేక అడిగినంత చెల్లించాల్సి వస్తోంది.




# పోచంపల్లిలో గ్యాస్ మాఫియా



**ప్రభుత్వ ధర రూ.907.., వసూలు రూ.970 వరకు**

**డెలివరీ పేరుతో అదనపు వసూళ్లు..**

నిబంధనల ప్రకారం గ్యాస్ సిలిండర్ ఎంఆర్పీ ధరలోనే హోం డెలివరీ చార్జీలు కలిపి ఉండాలి. వినియోగదారుడి ఇంటి వద్ద సిలిండర్ అందించడం

2 లో..




## పది పరీక్షలకు ఏర్పాట్లు

- పోలీస్ స్టేషన్ల కు చేరిన సెట్ I ప్రశ్నాపత్రాల బండిల్స్
- జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలు
- ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక సిట్టింగ్ స్క్వాడ్
- సి ఎస్, డిఓల నియామకం పూర్తి
- పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) ఈనెల 14 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.



2వ పేజీలో..

## ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. ప్రజలకు న్యాయం చేయడం పరిపాలన యొక్క ప్రధాన బాధ్యత అని స్పష్టం చేస్తూ, పెండింగ్ పేరుతో ఫైళ్లను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన

## ప్రైవేట్ స్కూల్ బస్సు నిర్లక్ష్యానికి ఇద్దరు విద్యార్థులు బలి

నల్గొండ రూరల్ ఫిబ్రవరి 02, ప్రభాతవార్త: నల్గొండ మండలం చందనపల్లి గ్రామంలో సోమవారం ఉదయం



## కాసుల కక్కుర్తికి..

(మొదటి పేజీ తరువాయి..)

కార్యాలయంలో ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టేసుకుంటున్నారన్న సమాచారం. కొంతమంది సంఘ నాయకులు తీవ్రంగా స్పందిస్తూ, వేతనాల విడుదల విషయంలో ఉద్దేశపూర్వక ఆలస్యం జరుగుతోందన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 'ముట్టజెప్పితేనే పని పూర్తవుతుంది' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఔట్సోర్సింగ్ ఉద్యోగికి ప్రత్యేక సౌకర్యాలు.?**

ఇదిలా ఉండగా, అదే కార్యాలయంలో పని చేస్తున్న ఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగికి అసాధారణ ప్రాధాన్యం కల్పిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సదరు ఉద్యోగిని అధికారే తన సొంత వాహనంలో కార్యాలయానికి తీసుకువచ్చి, తిరిగి పంపిస్తున్నారన్న చర్చ మండల వ్యాప్తంగా జోరుగా సాగుతోంది. గతంలో సుమారు ఎనిమిది నెలల పాటు విధులకు హాజరుకాలేదన్న ఆరోపణలున్న ప్పటికీ, వేతనాలు చెల్లించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇతర సిబ్బందిపై కఠిన వైఖరి అవలంబిస్తున్నారన్న అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

**'రేటు' లేకపోతే పని లేదన్న విమర్శలు :**

ప్రతి పనిలోనూ ఆర్థిక లాభనష్టాల లెక్కలు వేసుకుని ముందుకు సాగుతున్నారన్న ఆరోపణలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి. లాభం లేని పనులను పక్కనబెట్టి, ఇతరులకు మళ్లిస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి. "ప్రతి పనికి ఒక రేటు" అన్న భావన నెలకొల్పుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధి కారులు సమగ్ర విచారణ జరిపి, వేతనాల చెల్లిం పులపై పూర్తి వివరాలు బహిర్గతం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పోచంపల్లిలో గ్యాస్ మాఫియా

(మొదటి పేజీ తరువాయి..)

ఏజెన్సీ బాధ్యత. కానీ పోచంపల్లి ప్రాంతంలో డెలివరీ బాయ్స్ రూ.50 నుంచి రూ.70 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వినియోగదారులు ప్రశ్నిస్తే దూరం ఎక్కువగా ఉంది, రవాణా ఖర్చులు పెరిగాయి అంటూ సమాధానం చెబుతూ, డబ్బులు చెల్లించకపోతే సిలిండర్ ఇవ్వడంలో ఆలస్యం చేస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు.

**బిల్లులు ఒకటి.. వసూళ్లు మరొకటి..**

కొన్ని సందర్భాల్లో బిల్లు రూ.907కే ఇచ్చి, అదనపు డబ్బులు నగదు రూపంలో తీసుకుంటున్నట్లు సమాచారం. మరికొన్ని చోట్ల పూర్తిగా బిల్లు ఇవ్వకుండా డెలివరీ చేస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇది వినియో గదారుల హక్కులకు భంగం కలిగించే చర్యగా భావిస్తున్నారు.

**మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం..**

గ్యాస్ ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న మధ్యతరగతి కుటుంబాలకు ఈ అదనపు వసూళ్లు మరింత భారంగా మారాయి. ప్రతి నెల ఒకటి లేదా రెండు సిలిండర్లు వినియోగించే కుటుంబాలకు నెలకు రూ.100 వరకు అదనపు భారం పడుతోంది. సంవత్సరానికి ఇది వెయ్యి రూపాయలకు పైగా చేరుతుందని వినియోగదారులు చెబుతున్నారు.

**లక్షల్లో అక్రమ వసూళ్ల అంచనా..**

స్థానికంగా రోజుకు 150 నుంచి 250 సిలిండర్లు సరఫరా అవుతున్నట్లు అంచనా. ఒక్కో సిలిండర్‌పై రూ.60 అదనంగా వసూలు చేసినా రోజుకు రూ.9,000 నుంచి రూ.15,000 వరకు అక్రమంగా వసూలు చేసే అవకాశం ఉంది. నెలకు ఇది రూ.2 లక్షల వరకు చేరే అవకాశముందని వినియోగదారుల సంఘాలు పేర్కొంటున్నాయి.

**అధికారుల మౌనంపై విమర్శలు...**

గ్యాస్ ఏజెన్సీల అక్రమాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీల అక్రమ వసూ ళ్లపై జిల్లా అధికారులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్యాస్ సరఫరాలో పారదర్శకత తీసుకురావాలని, ఎంఆర్పీ ధరలకే సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పది పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ మేరకు సోమవారం సెట్ 1 ప్రశ్నాపత్రాల బండిల్స్ పోలీస్ స్టేషన్ కు చేరడంతో సిఎస్, డి వో లు స్టేషన్లో భద్రపరిచారు. విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ప్రీ ఫైనల్ 1,2 పరీక్షలు పూర్తయ్యాయి. ఈ సంవత్సరం నవంబర్ నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఉదయం పాఠశాల సమయానికి ముందు సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తర్వాత గంటసేపు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ప్రత్యేక తరగతుల సందర్భంగా సాయంత్రం సమయంలో అల్పాహారం కూడా విద్యార్థులకు అందించారు. సూర్యాపేట జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు 69 కేంద్రాలు ఏర్పాటు చేశారు. సిఎస్, డిఓ లను నియమించారు. వారికి పరీక్షల నిర్వహణకు సంబంధించి శిక్షణ కూడా ఇచ్చారు. 20 మంది విద్యార్థులకు ఒకరు చొప్పున ఇన్విజిలేటర్స్ ను నియమించారు. 69 మంది సర్కిల్ సిబ్బందిని నియమించారు. జిల్లాలో 357 పాఠశాలలు ఉన్నాయి. 12637 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందుకుగాను 650 మంది ఇన్విజిలేటర్స్ ను నియమించారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రానికి ఒక సీఎస్, ఒక డిఓను నియమించారు. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, విద్యుత్తు, ఫర్నిచర్ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా స్థాయి అధికారులు ఇప్పటికే రెండు పర్యాయాలు సిఎస్, డివోలతో సమావేశం నిర్వహించి పరీక్షల నిర్వహణకు సంబంధించి సూచనలు సలహాలు ఇచ్చారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఫలితాల్లో జిల్లాని అగ్రభాగాన నిలపాలని కోరారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రస్తుతము ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతు న్నాయి. ఇవి పూర్తి కాగానే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి.



## ప్రైవేట్ స్కూల్ బస్సు నిర్లక్ష్యానికి ఇద్దరు విద్యార్థులు బలి

(మొదటి పేజీ తరువాయి..)

చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఇంటర్ పరీక్ష రాయాలనే ఆశతో బయలుదేరిన ఇద్దరు యువకులు మార్గమధ్యంలోనే మృతిచెందడం హృదయ విదారకం. శాలిగౌరారం మండలం బండమీది గూడెం గ్రామానికి చెందిన గ్గెగుల్ల వంశీ (20), ఉట్కూర్ గ్రామానికి చెందిన గుడిసె రవి (20) స్ప్లెండర్ ప్లస్ బైక్ పై నల్గొండకు వస్తుండగా, చందనపల్లి వద్ద ఎదురుగా వచ్చిన శీశీశీ స్కూల్ కు చెందిన బస్సు అకస్మాత్తుగా యూటర్న్ తీసుకోవడంతో ఘోర ప్రమాదం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. బస్సు డ్రైవర్ నిర్ల క్ష్యంగా, అజాగ్రత్తగా వాహనం నడపడం తోనే ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తోంది. బైక్‌ను ఢీకొట్టిన బస్సు కారణంగా ఇద్దరు యువకులు తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇంటర్ పరీక్ష రాయడానికి వెళ్లిన ఇద్దరు విద్యార్థులు ఇలా మధ్యలోనే ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్కరినీ కలచివేసింది. తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఎదగాలని కలలు కన్న కుటుంబాలకు ఈ ఘటన పెద్ద దెబ్బగా మారింది. ప్రైవేట్ స్కూల్ బస్సులు రోడ్లపై అతి వేగంగా, నిర్ల క్ష్యంగా నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు బలైపోతున్నాయనే విమర్శలు మళ్లీ వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల భద్రతను బోధించే సంస్థలే రోడ్డు భద్రతలో బాధ్యత లేకుండా ప్రవర్తిస్తే సమాజం ఎవరిని ఆశ్రయించాలి.? వంశీ తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నల్గొండ రూరల్ ఎస్ఐ డొంగరి సైదా బాబు తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, మృతుల కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషాద ఘటన మరోసారి ప్రైవేట్ విద్యాసంస్థల రవాణా విధానాలపై ప్రశ్నార్థక చిహ్నం మిగిల్చింది. నిర్లక్ష్యానికి మూల్యం అమాయకుల ప్రాణాలేనా అనే ప్రశ్నకు సమాధానం కార్పొరేట్ పాఠశాలలు పెట్టి తీరాల్సిందే!

## సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు...

**ఇతరులకు ఇబ్బందులను కలిగించకుండా జరుపుకోవాలి**

**ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం, మార్చి 2 ప్రభాతవార్త

హోళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుభాకాంక్షలు తెలుపుతూ హోళీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు. ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలు, రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రధాన కూడళ్లలో జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. మొత్తం 62 అర్జీలు అందగా, ప్రజలు భూసంబంధ సమస్యలు, గృహనిర్మాణం, మౌలిక వసతులు, పింఛన్లు, విద్యుత్, గ్రామాభివృద్ధి తదితర అంశాలపై తమ గోడును వినిపించారు. అందిన అర్జీలలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 37 ఉండగా, గ్రామీణాభివృద్ధి శాఖకు 7, మున్సిపాలిటీకి 5, గృహనిర్మాణ శాఖకు 4, మండల అభివృద్ధి కార్యాలయాలకు 2, పంచాయతీ శాఖకు 2 అర్జీలు వచ్చాయి. అదనంగా జిల్లా పరిషత్, విద్యుత్, అటవీ, విద్యాశాఖ, రవాణా శాఖలకు ఒక్కో అర్జీ చొప్పున



అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా సమస్యలను సమయానికి పరిష్కరించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని సూచించారు. అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి ద్వారా వచ్చిన అర్జీలను కూడా అత్యవసరంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖలు ఈ-ఆఫీస్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేసి ఫైళ్లను పారదర్శకంగా ప్రాసెస్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి శోభారాణి, గ్రామీణాభివృద్ధి శాఖ జిల్లా అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా... స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల రూరల్, మార్చి 02, ప్రభాతవార్త :**
చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉల్లాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక్కరోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా అనుకరించి ఆకట్టుకున్నారు. అదేవిధంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు అద్భుతంగా పాఠాలు బోధించారు. హెచ్ఎంగా తర్ర అఖిల్, విద్యాశాఖ మంత్రిగా తర్ర శివమణి, జిల్లా కలెక్టర్ గా ఎరసాని రఘువరన్, ఎమ్మెల్యేగా ఎరసాని హారిక, జిల్లా విద్యాధికారిగా సురిగి భవాని, మండల విద్యాధికారిగా లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ గా సురిగి దీప్తి, ఎంపీడీఓగా హారిక, సర్పంచ్ గా గడకారి రాము పాఠశాల, తరగతులను పర్యవేక్షించారు. ఉపాధ్యాయులుగా



పలువురు విద్యార్థులు వ్యవహరించి విద్యాబోధనతో మైమరిపించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల చేతులమీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ వలిగొండ పద్మ, ఉపాధ్యాయులు సబియా, బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, వహీద్ నరసయ్య, లీలావతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లేష్ గౌడ్

**కట్టంగూర్, మార్చి 2, ప్రభాతవార్త,**



భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్ సోమవారం హైదరాబాదులో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో అడ్వకేట్ జేఏసీ నాయకులు, తెలంగాణ గౌడ సంఘము రాష్ట్ర నాయకులు బొడగే అంజయ్య గౌడ్, కొండ శివ గౌడ్, ఎరుకల నగేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**కట్టంగూర్, మార్చి 2, ప్రభాతవార్త,**



మండలంలోని చెరువు అన్నారం ఉన్నత పాఠశాల యందు సోమవారం స్థానిక స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా తమ విధులను చక్కగా నిర్వహించారు. సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెరువు అన్నారం హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కందాల రమ, ఉపాధ్యాయులు పి. రామ్మోహన్ రెడ్డి, టి.శ్రీనివాసులు, బి.కోటి లింగయ్య, సిహెచ్ లింగయ్య, పి.సంపత్ కుమార్, కే నగేషం, వాలుగొండ నరహరి, పిఈటి సిహెచ్ పుల్లయ్య, బత్తిని మంగ తదితరులు పాల్గొన్నారు.

# మాధవ రెడ్డికి నివాళులర్పించిన సర్పంచ్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 02** నార్కెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన సుంకరి మాధవరెడ్డి దశదినకర్మ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ పాలకవర్గం సభ్యులు ఆయన చిత్రపటానికి



పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**చిట్యాల రూరల్, మార్చ్ 06, ప్రభాతవార్త:**



చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు సోమవారం ఘనంగా నిర్వహించు కున్నారు. విద్యార్థులే అధికారులుగా,నాయకులుగా వ్యవహరించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఒక్కరోజు హెడ్మాస్టర్ గా మణికంఠ, సీఎంగా సాయికుమార్, డిప్యూటీ సీఎంగా కార్తీక్, ఎమ్మెల్యేగా అఖిల్, డీఈవోగా మల్లేష్, సర్పంచిగా సాయికుమార్, ఎంఈఓగా సుధాకర్ తమ పాత్రలకు తగిన విధంగా చక్కగా పోషించారు. స్వపరిపాలనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాణాల శ్రీనయా చారి, ఉపాధ్యాయ బృందంతో కలిసి అందజేసి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి, భవిష్యత్తులో తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాణాల శ్రీనయా చారి, ఉపాధ్యాయులు దంతూరి సైదులు గౌడ్, గంపల రవీందర్ రెడ్డి, చొల్లేటి నరసింహ చారి, కవిత, జ్యోతి, విజయ, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఈడి విద్యలో ప్రమాణాలు మెరుగుపడాలి

**ఎం జి యు వి సి**

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 02**
బీఈడీ విద్యలో నాణ్యత ప్రమాణాలు మెరుగుపడాలని 75 విద్యార్థి



హాజరు కై చర్యలు తీసుకోవాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని బిఈడి కళాశాలల ప్రిన్సిపాల్లతో జరిగిన సమావేశంలో ఎం జి యు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పునరుద్ఘాటించారు. ప్రతి బీఈడీ కళాశాలలో ప్రిన్సిపాల్ తో కలిపి కనీసం 10 మంది అధ్యాపకులను విధిగా నియమించాలని, ఆధార్ లింక్ తో అధ్యాపకుల నమోదు జరగాలని, 75 విద్యార్థి హాజరును ఖచ్చితంగా పాటించుటకు ఫేస్ రికగ్నిషన్ మెషిన్ల వినియోగాన్ని తప్పనిసరి చేయాలని, హాజరు శాతం లేని విద్యార్థులకు ఆర్టిఎఫ్ స్కాలర్షిప్ ను నిలిపివేయాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. విద్య ప్రమాణాల పెంపులో భాగంగా చాత్రా విద్యలో అనేకమైన సంస్కరణలు అవసరముందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. బోధన, ప్రాక్టికల్ నిర్వహణ, రికార్డ్, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం జి యు రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి , వివిధ పిఈడి కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కారు ఢీ కొని వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త**



కారు ఢీ కొని బైక్ పై వెళ్తున్న వ్యక్తి మృతి చెందాడు. మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.... మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామానికి చెందిన పగడాల మధుసూదన్ (36) తన బైక్ పై ఆదివారం మిర్యాలగూడ నుంచి కిరాణా సరుకులు తీసుకొని ఇంటికి వెళ్తున్నాడు. కోదాడజడ్చర్ల రహదారి పై యూ టర్న్ తీసుకుంటుడగా అతి వేగంగా వచ్చిన కారు బైక్ ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో మధుసూదన్ తీవ్రంగా గాయపడ్డాడు. పట్టణం లోని ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించగా పరిస్థితి విషమం గా ఉండటంతో హైదరాబాద్ కు తరలిస్తుండగా సోమవారం మృతి చెందాడు. మృతునికి భార్య సంధ్య ఇద్దరు సంతానం ఉన్నారు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి సర్పంచ్ వెంకట్ రెడ్డి. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామానికి చెందిన మధుసూదన్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బెడుదూరి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట ఉప సర్పంచ్ నరసింహ, నాయకులు సూది రెడ్డి శేఖర్ రెడ్డి కంచ గంట్ల లింగయ్య యాదవ్ మచ్చ వెంకన్న లున్నారు.

# స్కూల్ బస్సు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

**బీబీనగర్, మార్చి 2 ప్రభాతవార్త:**



స్కూల్ బస్సు ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. సీఐ ఎం. ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బీబీనగర్ పట్టణానికి చెందిన చిట్టబోయిన దివ్య సోమవారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి టీవీఎస్ షోరూం కు వెళ్తుండగా మార్గమధ్యంలో మచ్చ చంద్రయ్య టీవీఎస్ ఎక్సెల్ పై లిఫ్ట్ అడిగి వెళ్తుండగా ఫ్లైఓవర్ బ్రిడ్జి దిగుతుండగా అదే సమయంలో ఎదురుగా వస్తున్న రాక్ వుడ్ స్కూల్ బస్సు ఈ కొట్టడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. దివ్య ను వెంటనే 108 సహాయంతో గాంధీ ఆస్పత్రి తరలించారు. చంద్రయ్యను ఎయిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. దండల రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**నేరేడుచర్ల మార్చి 2 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని చాణుక్య మిల్లులో ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ సోమవారం తెలిపారు, ఎస్ఐ వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రం కొటక్ జిల్లాకు చెందినశ్రీధర్(25) చాణక్య మిల్లు పక్కనే ఉన్న ఒరిస్సా దాబాకు అప్పుడప్పుడు వచ్చి ఇక్కడ పనిచేసుకొని వెళ్ళిపోతూ ఉంటాడని గత నెల 25వ తారీకు నాడు వచ్చి కొన్ని రోజులు పని చేసి ఊరికి వెళ్తున్నానని దాబా యజమాని దగ్గర నుండి 3000 రూపాయలు తీసుకొని



వెళ్తున్నానని వెళ్లదని మిల్లు నుండి దుర్వాసన రావడంతో పరిసర ప్రాంత వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు నేడు పరిశీలించగా ఉరివేసుకుని చనిపోయినట్లు గమనించినట్లు, గత రెండు మూడు రోజుల కిందనే ఉరివేసుకున్నట్లు గ గుర్తించామని ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడతామని తెలిపారు

**రిజినల్ మెమోలు పోయినవి**

బాణావత్ తిరుపతమ్మ తండ్రి, నాగేశ్వ రావు గ్రామం కల్మేట్ తండా పాలకీడు మండలం సూర్యాపేట జిల్లా తేది 4/01/2025/న, నేరేడుచర్ల నుండి కల్మేట్ తండా కు ఆటోలో వస్తుండగా నా పదోవతరగతి, మెమో, ఇంటర్మీడియట్ మార్క్స్, మెమో, ఇంటర్మీడియేట్ హల్ టికెట్ పోయినవి కావున ఎవ్వరికైనా దొరికితే ఇవ్వగలరు. దొరికిన వారికి పారితో షకం కలదు ఇట్లు బాణావత్ తిరుపతమ్మ తండ్రి నాగేశ్వరావు ఫోన్ నం, 6303401152, 90145 96446 కిఫోన్ చెయ్యగలరు

# బెల్ట్ టెస్ట్ లో ప్రతిభను చాటిన గురుకుల బాలికలు

**నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త :**



మిర్యాలగూడలోని మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో నిర్వహించిన కరాటే బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల బాలికలు పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సుమన్ షూటోకన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ బెల్ట్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ హీరో సుమన్ విద్యార్థులకు తన చేతుల మీదుగా బెల్ట్ సర్టిఫికెట్లు అవార్డులను అందజేశారు. హీరో సుమన్ సమక్షంలో అవార్డులు స్వీకరించడం విద్యార్థులకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. నడిగూడెం గురుకుల పాఠశాల నుండి 43 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ బెల్ట్ టెస్ట్‌లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రమశిక్షణ, పట్టుదల సాధనతో శిక్షణ పొందిన ఈ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనతో ప్రశంసలు అందుకున్నారు. కరాటేలు బాలికలు నైపుణ్యాలను ప్రదర్శించి అందరి ప్రశంసలను పొందడం సంతోషంగా ఉందని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అన్నారు. బెల్ట్ టెస్టులో ప్రతిభను చాటిన విద్యార్థులను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ, కరాటే కేవలం ఒక క్రీడ మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి క్రమశిక్షణకు మూలాధారం అని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు. వారి సమక్షంలో జరిగిన ఈ బెల్ట్ టెస్ట్ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. ఈ విజయానికి కారణమైన అకాడమీ నిర్వాహకులకు, గురువులకు, తల్లిదండ్రులకు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలను సీనియర్ వైస్ ప్రిన్సిపల్ విజయ్ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు అభినందించారు.




## సామాజిక కార్యకర్తకు నంది పురస్కారం

**నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త:**



నడిగూడెం మండల కేంద్రానికి చెందిన సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వ్యవసాయ సామాజిక కార్యకర్త,కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి )కు సోమవారం హైదరాబాద్ బిర్లామందిర్ విజయ్ బి. రాస్కింగ్ ఆడిటోరియంలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ప్రముఖ సినీ నిర్మాత అంబికా కృష్ణ చేతుల మీదుగా నంది పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమం లో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ శిరీషా రెడ్డి, టి వి నటుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపయ్య మాట్లాడుతూ తాను గత నాలుగేళ్లుగా స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రకు గుర్తింపు గా ఈ అరుదైన గౌరవం లభించిందన్నారు.

## ఈనెల 10 న నాభి శిల బొడ్రాయి వార్షికోత్సవం..



**...... కోదాడ, మార్చి 2, ప్రభాతవార్త :**

కోదాడ నాభి శిల బొడ్రాయి అమ్మవారి 8 వ వార్షికోత్సవం ఈనెల 10వ తారీఖున నిర్వహించనున్నట్లు బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. వేద పండితుల తిథి ప్రకారం పదో తారీకు తెల్లవారుజామున వార్షికోత్సవ వేడుకలు జరుగనున్నాయని, పట్టణ మహిళలు,ప్రజలందరూ బోనాల తో తరలివచ్చి జలాభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పున ప్రతిష్ట కమిటీ సభ్యులు కోట వెంకటేశ్వరరావు, పైడిమర్రి వెంకటనారాయణ, ఆవుల రామారావు, పందిరి సత్యనారాయణ,వేముల రాముడు, పారా వెంకటేశ్వర్లు, పసుపులేటి నరసింహారావు, చింతపండు నరసింహారావు, ఉపేందర్, కోట వెంకటేశ్వరరావు, చలిగంటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనుల పరిశీలన



**నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త**

:మండలంలోని రామాపురంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి వార్డు సభ్యులతో కలిసి నాణ్యతను పరిశీలించారు. గ్రామంలో అవసరం ఉన్న వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నాణ్యతతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మందుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ ట్రస్ట్ సేవలు అభినందనీయం....

**. కోదాడ, మార్చి 2, ప్రభాతవార్త :**



మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్మన్ కుసుమ వెంకటరత్నం బాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ లో పట్టణానికి చెందిన మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యశోదా హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాతృదేవోభవ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శిబిరంలో సుమారు 300 మందికి పైగా గుండె మరియు ఎముకల వ్యాధులకు నిపుణులైన వైద్యులతో ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ, గుండపునేని నాగేశ్వరరావు, పందిరి నాగిరెడ్డి, సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతా దేవి, కార్యదర్శి ఓరుగంటి రమాదేవి, కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ అధ్యక్షులు రాచర్ల కమలాకర్,ఉపాధ్యక్షులు బొగ్గారపు రేఖా రాణి, మంజుల, స్వాతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం



**నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త :**

సివి రామన్ ఫలితం ధ్రువీకరణ దినోత్సవం ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సౌజన్యంతో రత్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి అన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శారద,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రజని, ప్రమీల, కృష్ణవేణి, నారాయణరావు ,నరేందర్,కరుణాకర్ పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాల లో గేట్ పరీక్ష పై అవగాహనా సదస్సు

**.... కోదాడ, మార్చి 2, ప్రభాతవార్త :**



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో జాతీయస్థాయి పరీక్ష గేట్ పై సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఢిల్లీ కి చెందిన ఐ ఐ టీ ప్రొఫెసర్. గుహన్ చౌదరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ భారత దేశంలో నిర్వహించే జాతీయస్థాయ ప్రవేశ పరీక్ష అన్నారు. ఈ పరీక్ష ద్వారా ఎంటెక్, పీహెచ్డీ ప్రవేశాలు పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, మరియు ప్లేస్ మెంట్ ఆఫీసర్ పుష్ప లత,వివిధ విభాగాదిపతులు, అధ్యాపకులు, విద్యార్థిను లు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఉపయోగించుకోవాలి



**నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త**

:ప్రీ ప్రైమరీ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు,మండల విద్యాశాఖ అధికారి వనం సత్యనారాయణ అన్నారు. మండలంలోని రత్నవరం గ్రామంలో ఎంపీపీ ఎస్ లో సోమవారం ప్రీ ప్రైమరీ గదిని, బోధన సామాగ్రి, ఆట వస్తువులను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వము ప్రీ ప్రైమరీ పాఠశాలలను మంజూరు చేసిందన్నారు. ఈ పాఠశాలలకు మూడు సంవత్సరాలు వయసు నిండిన పిల్లలను నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంద పుల్లయ్య, ఉపాధ్యాయులు కరుణ, నందిగామ రామారావు, త్రివేణి, స్వాతి, బంధం వెంకటేశ్వర్లు, కాసిం, గ్రామస్తులు కాసాని శ్రీనివాస్, కలకొండ లక్ష్మి, వీరయ్య, శోభారాణి, నాగమణి, కమలమ్మ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దవూర మార్చి 2 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ లో కళ్యాణ లక్ష్మి ౹ చెక్కులు,పంపిణీ, షాది ముబారక్,కళ్యాణ లక్ష్మి ౹ చెక్కులు పంపిణీ చేశారు. నాగార్జున సాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ లో కళ్యాణ లక్ష్మి ౹ చెక్కులను పంపిణీ చేశారు. మండలం పరిధిలో65 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి ౹ చెక్కులను ఇవ్వడం జరిగింది మాజీ జెడ్పిటిసి అబిడికృష్ణారెడ్డి, తహసిల్దార్. ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరి గౌడ్, నాగార్జునసాగర్ 11.వార్డు కౌన్సిలర్ పగడాల నాగరాజు యాదవ్, పెద్దవూర సర్పంచ్ వెంకటయ్య గౌడ్, తుంగతుర్తి సర్పంచ్ మెండే ముత్యాలుయాదవ్, వెల్మగూడెం సర్పంచ్ కొమ్మగోని స్వాతి నాగరాజ్ గౌడ్, సంగారం సర్పంచ్ ఈసం రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాకుల సాయి కుమార్ ,మాజీ యూత్ అధ్యక్షుడు కిలారి మురళి ఇంద్రకంటి వెంకటరెడ్డి నక్కల మట్టారెడ్డి తిరుమది శ్రీనివాస్ రెడ్డి మల్లయ్య కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజాచార్యుల జయంతి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:**

ఎం ఆర్ సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హాలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ముడుంబై రామానుజాచార్యుల 76వ జయంతిని పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజాచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎం ఆర్ సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని 26 మంది పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు, 74 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పని చేసిన ఉపాధ్యాయులు నరసింహారావు, ప్రభాకర్ రావు, హనుమంతరావు, సంధ్యారాణి, సత్యనారాయణ రాజు లతోపాటు పలువురు రామానుజాచార్యులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి, రామానుజాచార్యుల సతీమణి మంగతాయారు, ఎమ్మార్సీ ఫౌండేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు



యాదగిరి, కార్యదర్శి కుకుడాల ఆంజనేయులు, కోశాధికారి మల్ రెడ్డి నాగిరెడ్డి, పాఠశాలలో విద్యనభ్యసించిన 1985 నుండి 199293 పూర్వ ఎస్ ఎస్ సి విద్యార్థులు షేక్ జలీల్, కాకునూరి వెంకటేశం, నక్క శేఖర్, వెంకట్ నారాయణ రెడ్డి, ఆర్కపల్లి ఆంజనేయులు, రంగా నాయక్, చవాకుల రాజు, కొమ్మనబోయిన చంద్రశేఖర్, గంజి శ్రీనివాస్, ఆదిరెడ్డి, మద్దెల ప్రసాద్, ఎల్లయ్య, అబ్బాస్, చాపల నరేందర్, రేపాల రమేష్, కృష్ణంరాజు, హమీద్, భాగ్యలక్ష్మి ౹, భాను శ్రీ, లావణ్య ,శోభారాణి, ప్రమీల, ఒంటెద్దు లక్ష్మి ౹, గీత, భిక్షపమ్మ, వసంత పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ సమాజాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు ప్రసాదు, కౌన్సిలర్ల ముఖ్య సలహాదారులు నకిరేకంటి సైదులు, చిట్టిపోలు కరుణాసాగర్, ఎడవల్లి రంజిత్, పుర ప్రముఖులు గడ్డం రమణయ్య, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ॥ కె.వి లైన్, ట్రాన్స్ఫార్మర్ కు శంకు స్థాపన

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:**

హాలియా మున్సిపాలిటీ 3వ వార్డు నందు గత కొన్ని సంవత్సరాలనుండి లో వోల్టేజి సమస్య తో బాధపడుతుండడంతో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ కుందూరు వెంకట్ రెడ్డి చొరవతో 11 కె.వి లైన్, నూతన ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయడానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ వార్డులో ఎలాంటి సమస్య వున్న తన దృష్టికి తీసుకు వస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డులో లో వోల్టేజ్ సమస్య ఇక తీరనుందని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ ను అభినందిస్తున్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు కాకునూరు చిన్ననారాయణ, చిందే లక్ష్మణ్ రావు, కోట శ్రీనివాస్ చౌదరి, పోలా సుధీర్, వూరె రమేష్, కుమ్మరికుంట మణి, దుండిగల రవి, రమావత్ శ్రీను, దండ రాంరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు 'సంఘమిత్ర' అండ

**గుర్రంపోడు, మార్చి 2, ప్రభాతవార్త:**



గుర్రంపోడు మండలం పిట్టలగూడెం లో పదవ తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బాసటగా నిలిచేందుకు 'సంఘమిత్ర సొసైటీ' మరోసారి తన ఉదారతను చాటుకుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే ఈ సొసైటీ, ఈ ఏడాది కూడా విద్యార్థులకు అవసరమైన పరీక్షా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేసింది.సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సరిగొమ్ముల హరి ప్రసాద్ మార్గదర్శకత్వంలో, సొసైటీ ప్రధాన కార్యదర్శి పోలే క్రాంతి కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తన స్వగ్రామమైన పిట్టలగూడెంతో పాటు, కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు, పెన్నులు మరియు ఇతర సామాగ్రిని అందజేశారు.ఉపాధ్యాయుల ప్రశంసలు:ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. "గ్రామీణ ప్రాంత విద్యార్థుల చదువుపై సంఘమిత్ర సొసైటీ చూపిస్తున్న నిరంతర ఆదరణ అభినందనీయం. ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నోముల యాదగిరి, పిట్టలగూడెం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు సొసైటీ ముఖ్య సభ్యులు ఉప్పరి కిరణ్, పోలే రాకేష్, పెరిక సుధాకర్ తదితరులు పాల్గొని, విద్యార్థులకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవాం



**హాలియా (తిరుమలగిరి సాగర్) మార్చ్ 02, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఫరీద్ ఆధ్వర్యంలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ హోదాల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు మండల విద్యాధికారిగా యశస్విని, ఎంపీడీవో గా గౌతమి, తహసిల్దారుగా జ్ఞానేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శ్రవణ్, ఉపాధ్యాయులుగా అభి, రోహన్, కార్తీక్, జాన్, అంజలి, రిషిక, జాన్ పీటర్, దిలీప్ ఒకరోజు పరిపాలన కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఫరీద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల బోధన ఎలా ఉంటుందో స్వయం అనుభవం ద్వారా తెలుసుకుంటారని, ప్రాథమిక తరగతుల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల మనసుల్లో చదువు మీద ఆసక్తి కలుగుతుందని తెలిపారు. ఈ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులు తల్లిదండ్రుల్లో సంతోషాన్ని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మల్లీశ్వరి, పాఠశాల చైర్మన్ నాగమణి, అంగన్వాడీ కార్యకర్త సంతోష, వెంకటేశ్వర్లు, పూజిత, పద్మ ,శైలజ, కాశమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దవూర మార్చి 2 ప్రభాతవార్త**



పెద్దవూర మండలంలో వార్డు మెంబర్లకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సోమవారం శిక్షణా తరగతులు ప్రారంభించబడ్డాయి. మండల పరిధిలోని 14, గ్రామపంచాయతీలు 122 వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ ఉమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఉమాదేవి మాట్లాడుతూ ఈ ఐదు రోజుల శిక్షణను పూర్తిగా వినియోగించుకొని, గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు ముఖ్య పాత్ర వహించాలని తెలిపారు. మోలిక వసతులు కల్పించడం, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం, ప్రజలకు అందేలా చూడాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకమని, అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ విజయ్ కుమార్, వార్డు సభ్యుల ట్రైనర్ లు ఖాజా, నిరంజన్, సైదా నాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పెద్దవూర మార్చి 2 ప్రభాతవార్త**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. సోమవారం పెద్దవూర గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖీచేయడం జరిగింది. విద్యార్థులకి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు గురించి, మెనూ అమలు గురించి, మైనర్ రిపేర్ వర్క్స్ గురించి, హాస్టల్ రికార్డ్స్, పారిశుధ్యం, పరిశుభ్రతను గురించి హాస్టల్ వార్డెన్ బాలకృష్ణను అడిగి తెలుసుకున్నారుస్టోర్ రూమ్ను విజిట్ చేస్తూఅందులో విద్యార్థులకు సరఫరా చేయబడుతున్న సరుకుల నాణ్యతను పరిశీలించడం జరిగింది. హాస్టల్ నిర్వహణ లో నీ అన్ని అంశాల పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది..

# గ్రౌండ్ లెవల్ విజన్‌తో అభివృద్ధి దిశగా అక్కెనపల్లి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 02**



గ్రామీణాభివృద్ధికి నూతన దిశను చూపిస్తూ అక్కెనపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ శిరబోయిన నవ్య రాజు యాదవ్ యొక్క దూరదృష్టి, ప్రణాళికాబద్ధమైన చర్యలతో గ్రామం రూపురేఖలు మారుతున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారుల ఇరువైపులా మరమ్మత్తులు చేపట్టి, ప్రమాదాలకు కారణమయ్యే గుంతలను పూడ్చి రాకపోకలను సురక్షితంగా మార్చారు. రోడ్ల పక్కన పెరిగిన చెట్లను తొలగించి శుభ్రత చర్యలు చేపట్టడంతో గ్రామం పరిశుభ్రంగా, సుందరంగా కనిపిస్తోంది. ఈ చర్యలు ప్రజల దైనందిన జీవనశైలిని మరింత సౌకర్యవంతంగా మార్చుతున్నాయి. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటికి తక్షణ పరిష్కారాలు చూపించడం సర్పంచ్ ప్రత్యేకతగా నిలుస్తోంది. "గ్రౌండ్ లెవల్ డెవలప్‌మెంట్" అనే భావనను కార్యరూపంలో చూపిస్తూ గ్రామానికి అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అభివృద్ధి మాత్రమే కాకుండా శుభ్రత, భద్రత, ప్రజల సౌకర్యాలపై సమాన ప్రాధాన్యత ఇస్తున్నారు. గ్రామస్తులు కూడా సర్పంచ్ సేవలను ప్రశంసిస్తూ, గ్రామ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఒక విజన్‌రీ నాయకురాలిగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సర్పంచ్ నాయకత్వం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. అక్కెనపల్లి గ్రామం త్వరలోనే ఆదర్శ గ్రామంగా మారుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.




# రేపు ఓపెన్ ఫోరం

**చిట్యాల, మార్చి 2, ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం చిట్యాల మండలంలో నిర్వహించిన 16వ విడత సామాజిక తనికి కి సంబంధించిన ప్రజా వేదిక ఈ నెల 4 స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జయలక్ష్మి తెలిపారు. ఏప్రిల్ ఒకటి 2024 నుండి 31 మార్చి 2025 వరకు జరిగిన పనులపై సామాజిక తనికి బృందాలు ఫిబ్రవరి 19 నుండి మార్చ్ రెండవ తేదీ వరకు తనిఖీ నిర్వహించి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఈనెల 4 న ఉదయం 11 గంటలకు ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్త దాడిని ఖండించండి

**సిపిఐ (ఎం. ఎల్) న్యూ డెమోక్రసీ**



**నకిరేకల్ నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 2** సోమవారం రోజు నగరికల్ నియోజకవర్గ కేంద్రం మెయిన్ సెంటర్ లో ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ అమెరికా సామ్రాజ్యవాద దేశ అధ్యక్షుడు ట్రంపు దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం బహుజన కమ్యూనిస్టు పార్టీ బహుజన మహాసభ ఐ. ఎఫ్. టి .యు .బి .ఎఫ్ .టి .యు. తదితర సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ (బీ .సీ.పీ) నల్గొండ జిల్లా నాయకులు బొల్లి. లింగయ్య యాదవ్. బహుజన మహాసభ్జ(్ర) నల్గొండ జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశీరాం. బహుజన కూలి రైతు సంఘం బి ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు గుత్త వెంక రెడ్డి బహుజన కార్మిక సంఘాల సమాఖ్య బి. ఎఫ్. టి. యు. జిల్లా నాయకులు ఫోరండ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు

# చంద్ర గ్రహణం సందర్భంగా దేవస్థానాల మూసివేత

**- నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 02**

పౌర్ణమి సందర్భంగా మార్చి 3వ తేదీన సంభవించే చంద్ర గ్రహణం కారణంగా మండలంలోని గోపులాయిపల్లి లో ని హరి-హర క్షేత్రాలైన శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం, శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలను మార్చి 3వ తేదీ ఉదయం 8:00 గంటల నుండి మార్చి 4వ తేదీ ఉదయం 6:00 గంటల వరకు మూసివేయబడునని ఆలయ అధికారులు అర్చకులు తెలిపారు. భక్తులందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ప్రతి నెలా నిర్వహించబడే పౌర్ణమి కళ్యాణం ఈ నెలలో గ్రహణం కారణంగా నిర్వహించబడదని అది వచ్చే చైత్రమాస పౌర్ణమి రోజున వైభవంగా నిర్వహించబడునని తెలిపారు. మార్చి 4వ తేదీ ఉదయం 11:30 గంటలకు శ్రీ వారిజాల వేణుగోపాల స్వామివారికి ఏకాదశ కలశ స్నపన తిరుమంజనం మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడును, కాబట్టి భక్తులందరూ మార్చి 4వ తేదీ నుండి స్వామివారి దర్శనం చేసుకొని, విశేష కార్యక్రమాలలో పాల్గొని, స్వామివారి అనుగ్రహం పొందాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# సమయపాలనతోనే విజయపథంలో విద్యార్థులు ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చ్ 02**



మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో శనివారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా ముఖ్య అతిథి చేతుల మీదుగా దీపప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం విద్యార్థులు ప్రార్థనా గీతాన్ని ఆలపించి సభను ఆహ్లాదకర వాతావరణంలోకి తీసుకువచ్చారు. వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చేపూరి వెంకటేశం పాఠశాల వార్షిక నివేదికను సమర్పించి, విద్యార్థుల విద్యా ప్రగతి, క్రీడా విజయాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో సాధించిన ప్రతిభను వివరించారు. తన ప్రసంగంలో విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, సమయపాలనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ నృత్యాలు, పాటలు, వివిధ ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఏ. టీ. పి శ్రీనివాస్, డి.డబ్ల్యూ ప్రతిభతో పాటు పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హోలి పండుగ చంద్రగ్రహణం నిర్ణయం

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చ్ 02**



మంగళవారంనాడు హోలి పండుగ సందర్భంగా హోలి పౌర్ణమి జరుపు కోవాలి. మంగళవారం నాడు మద్యానం 319 నిలకు చంద్రగ్రహణం ఉన్నందున హోలి పండుగ వసంతోత్సవం రంగుల పూసుకోవడం ఉ గం1131 నిల వరకు చేసు కోవాలి, మధ్యానం గం3 19 నిల నుండి రాత్రి గం 646 నిల వరకు కేతు గ్రస్త సంపూర్ణచంద్ర గ్రహణం ఉన్నది. ఈ గ్రహణం సింహ రాశి లో సంబవిస్తుంది. కాబ్బట్టి పుబ్బ నక్షత్రం జాతకులు సింహ రాశి వారు ఈ గ్రహణాన్ని చూడ కూడదని, బుధవారం ఇంటిలో దీపారాధ చేసి దేవాలయంలో ఈ రాశివారు బియ్యం, వెండి సర్ప ధానం, వెండి చంద్రబింబము, పాలు లాంటి దానం చేస్తే గ్రహ దోషం నివారణ అవుతుందని, గర్భిణి స్త్రీ ఈ సమయంలో ఏమీ తినకూడదు, తాగకూడదు, బయటకు వెల్లకూడదని, ఉదయం11 ల లోపు మాత్రమే భోజనం చేయవలేయునని, అర్చకులు మంగళవారం ఉదయం7గంటలకు దేవాలయాలు ముసివెస్తారు. గ్రహణ అనంతరం, బుధవారం ఉదయం సంప్రోక్షణ చేసి పూజకార్యక్రమాలు ప్రారంభిస్తారు అని అర్చకులు పౌరోహితులు ఉత్తరపల్లి నరసింహచార్యులు తెలిపారు. కావున ప్రజలు తగిన జాగ్రత్తలు వహించాలని తెలిపారు.

# శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహణ

**నకిరేకల్. ప్రభాతవార్త .మార్చి. 0 2**



నకిరేకల్ పట్టణంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం (ఫేర్వెల్ పార్టీ)ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య సమక్షంలో, ఏవో సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు హృదయ పూర్వకంగా వీడ్కోలు పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు, పదవ తరగతి విద్యార్థులు వారి అనుభవాలు పంచుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించి వాతావరణాన్ని ఆనందోత్సాహభరితంగా మార్చారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కరస్పాండెంట్ విద్యార్థులకు భవిష్యత్తులో విజయం సాధించాలని ఆశీర్వదించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల నుశాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు.

# మహిళా సమాఖ్య సంఘ భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ .ప్రభాతవార్త. మార్చి ౦ 2** నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో మహిళల సాధికారతకు దోహదపడేలా నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘం భవనం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధిలో భాగంగా రూ. 25.00 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాలకు స్వంత భవనం ఏర్పాటుతో సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూల వాతావరణం కలుగుతుందని, గ్రామంలో మెరుగైన రహదారి సదుపాయం ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధి కారులు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఈ ఆర్థిక సంవత్సరం ముగియనున్న దృష్ట్యా ఆయా శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 2** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో పెట్టుకోవద్దు. అలాగే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. హాస్టళ్ల తనిఖీపై నిర్దేశించిన ప్రొఫార్మాలో మండలాల ప్రత్యేక అధికారులు నివేదికను సమర్పించాలని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగియనున్నందున ఆయా పద్దుల కింద మంజూరైన నిధులు, చేపట్టిన పనులను నిర్దేశించిన సమయంలో గా పూర్తిచేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, బడ్జెట్ వృధా కాకుండా చూడాలని అన్నారు. వేసవి కార్యచరణ ప్రణాళిక కు సంబంధించి ప్రత్యేక అధికారులు వెంటనే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ, స్కాలర్షిప్ ల మంజూరు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇతర ఇంజనీరింగ్ శాఖలు, తదితర శాఖల ద్వారా చేపట్టిన పనులన్నిటిని ఎట్టి పరిస్థితులలో ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తి చేయాలన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మార్చి 15 నుండి 20 మధ్యలో రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా మండలాల ప్రత్యేక అధికారులు భాగస్వాములు కావాలని, రాష్ట్ర జిల్లా స్థాయి నుండి ఎప్పటికప్పుడు రూపొందించే అన్ని రకాల కార్యాచరణ పనులలో భాగస్వాములై విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చే తోఫా పంపిణీ, మహిళా యోజన, కుట్టు మిషన్ల పంపిణీ, తదితర కార్యక్రమాలన్నింటిని మండలాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. ఈ సోమవారం మొత్తం(123) ఫిర్యాదులు రాగా రెవెన్యూ శాఖకు(59) ఫిర్యాదులు జిల్లా అధికారులకు(64) వ్యాధులు వచ్చాయి. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు నిర్వహించాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ..



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త. మార్చి 2** హోళీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో, ఇతరులకు హాని కలిగించకుండా జరుపుకోవాలి .. మహిళల భద్రతకు ప్రత్యేక నిఘా – షీ టీమ్‌ల ముమ్మర పహారా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగింపు – ఉల్లంఘనలపై కఠిన చర్యలు..మంగళవారం రోజు నిర్వహించుకోనున్న హోళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలుపుతూ,హోళీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు. ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలు, రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు.మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం జిల్లాలో షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా మోహరింపజేసి, ప్రధాన కూడళ్లలో మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని, చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు సృష్టించినా, అసత్య ప్రచారం చేసినా, సామాజిక మాధ్యమాల ద్వారా అపోహలు వ్యాప్తి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి, పరస్పర గౌరవంతో, సురక్షితంగా హోళీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# సహజ రంగులువాడి.. పర్యావరణ స్ఫూర్తి చాటి

సహజమైన రంగులతో సౌమ్య విద్యామందిర్‌లో ముందస్తు హోళీ వేడుకలు

**చిట్యాల రూరల్, మార్చి 02, ప్రభాతవార్త :** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో సోమవారం సహజసిద్ధమైన రంగులతో ముందస్తు హోళీ వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ బోడిగె విజయ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పర్యావరణ హితమైన హోళీ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మోదుగుపువ్వులను తీసుకువచ్చి సహజ రంగులు తయారు చేశారు. ఆ రంగులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరిపై ఒకరు రంగులు చల్లు కుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాటలు పాడుతూ కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ సంబరాలను అంబరాన్నంటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బోడిగె విజయకుమార్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా దేశ ప్రజలంతా జరుపుకునే ఈ హోళీ వేడుకలు సోదర భావానికి ప్రతీక అని, విద్యార్థులతో కలిసి హోళీ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏడాది పాఠశాలలో సంప్రదాయ రంగులతోనే హోళీ వేడుకలు జరుపుకుంటామని, పండగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు మోదుగ పువ్వులతో రంగులను తయారు చేసే పద్ధతిని వివరించారు. కృత్రిమ రంగులతో కలిగే అనర్థాలను వివరించారు. సహజ రంగుల వాడకం ద్వారా ఆరోగ్యం, ప్రకృతి రెండింటినీ కాపాడవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, విద్యార్థులు బోగ ఆనంది, మెట్టు వర్షిత, శివతేజ, ప్రణీత్, సుప్రీత్, కార్తీక్, శ్రీరాం, దివ్యశ్రీ, ఇందు, రిషికుమారి, వర్షిత, కావ్య, రచిత, సహస్ర, హన్సిక, శ్రీకృష్ణప్రియ, ప్రణవి, పవిత్ర, నేహిత, మెహీన్, అఖిల్, కార్తీక్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త

## రాష్ట్ర ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిరంగుల పండుగ హోళీ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కాంక్షించిన మంత్రి



**నల్లగొండ, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. రంగుల పండుగ హోళీ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పండుగ మన సమాజంలో సోదరభావాన్ని,ప్రేమాభిమానాలను పెంపొందించాలని ఆయన కోరారు. అందరూ కలిసి జరుపుకునే ఈ రంగుల పండుగ మన సంస్కృతికి, ఐక్యతకు నిదర్శనమని, రసాయన రంగులకు దూరంగా ఉండి, ప్రకృతి సిద్ధమైన రంగులతో పర్యావరణానికి హాని కలగకుండా పండుగను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ హోళీ, ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలను, సిరిసంపదలను నింపాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సురక్షితంగా, ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

## దూదిల్ల శ్రీపాదరావు జయంతి పురస్కరించుకొని నివాళులర్పించిన జిల్లా కలెక్టర్. బి. చంద్రశేఖర్



**నల్గొండ .ప్రభాతవార్త .మార్చి 2** దివంగత శాసన సభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, పలువురు అధికారులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, శ్రీదేవి, రమణారెడ్డి, కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్, జిల్లా అధికారులు దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## జాతీయ సమగ్రత శిబిరంలో ఎంజీయూ విద్యార్థుల ప్రతిభ.



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 2** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పాట్నా, బీహార్ రాష్ట్రం వేదికగా జరిగిన జాతీయ సమగ్రత శిబిరంలో ఎంఏ తెలుగు విభాగము నుండి పి యుగంధర్, ఎంఏ సైకాలజీ విభాగం నుండి టి అనూష లు పాల్గొని అందరి మన్ననలు పొందారు. శిబిరంలో యుగంధర్ చేసిన కర్ర సాము అందరిని ఆకర్షించింది. శిబిరంలో అద్భుత ప్రదర్శనకు గాను విభాగ అధిపతి డా కె అరుణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు డా ఆనంద్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ విజేతలకు బహుమతులు అందజేత

**రామన్నపేట, మార్చి 2 ప్రభాతవార్త**

తెలంగాణ స్టేట్ లెవెల్ 45వ ఇంటర్ డిస్ట్రిక్ట్ షూటింగ్ బాల్ పోటీలు ఇంద్ర పాలనగరంలో జరగగా ఈ పోటీలలో ప్రథమ బహుమతి గెలుచుకున్న జోగులాంబ గద్వాల జట్టు విజేతలకు, ద్వితీయ బహుమతి సాధించిన వికారాబాద్ జట్టు, తృతీయ స్థానం సాధించిన యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు విజేతలకు గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్, షూటింగ్ బాల్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ ఐలయ్య జిల్లా అధ్యక్షులు మోత్కూరు యాదయ్య కార్యదర్శి మోత్కూరి మానస పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు నిర్మల లు బహుమతులను సర్టిఫికెట్లను సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి ఈ టి మణి క్రీడాకారులు మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలను



కల్పించిన సర్పంచ్ విక్రమ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందడిల విద్యాసాగర్ రెడ్డి,రాజన్న గారి రమేష్ ,రవ్వ నరసింహ, సింగనబోయిన జంగయ్య, ఈర్లపల్లి మల్లయ్య, గొల్లపల్లి యాదయ్య, రమేష్, భువనగిరి సంజీవ బోనగిరి మధు ఎనిమిటి రమేష్, గోగికార్ రాజకుమార్, గర్దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం

**రామన్నపేట, మార్చి 2 ప్రభాతవార్త**

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని రామన్నపేట, కొమ్మాయిగూడెం, నీర్నేముల, నిధాన్ పల్లి గ్రామాలలో మహిళ సంగం భవనాలకు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలాన్ని దశలవారీగా అన్ని రంగాల్లోఅభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సంఘ భవనాలు నిర్మించడంతోపాటు ఆర్థికంగా బలోపేతానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకట రాజరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు గరిక సత్యనారాయణ, మారపల్లి



మల్లారెడ్డి, నారపాక మాధవి యాదయ్య, కందిమల్ల గోపాల్ రెడ్డి, నాయకులు జినుకర ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, మందడి ఉదయ్ రెడ్డి, గోదాసు పృధ్విరాజ్, గుత్తా నరసింహారెడ్డి, రామన్నపేట ఉప సర్పంచ్ మోటె రమేష్, కునూరు కృష్ణ గౌడ్, ఎర్ర శేఖర్ గౌడ్, ఎండి జమీరోద్దీన్, బట్టే సంతోష్ కుమార్, కొమ్ము శేఖర్, గోరిగె శేఖర్, నకిరేకంటి పార్వతమ్మ, బండ దామోదర్ రెడ్డి, సల్ల సత్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు

**మోత్కూరు, మార్చి 02 ప్రభాతవార్త;**

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడం పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన ధ్యేయమని మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పోచం నారాయణ అన్నారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం, భారతి ఎడ్యుకేషనల్ సేవా ట్రస్ట్ సంయుక్తంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు స్కాలర్‌షిప్‌లు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు.గత విద్యాసంవత్సరంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన 11 మంది విద్యార్థులను ఎంపిక చేసి మొత్తం రూ.46,000 నగదు బహుమతులను ప్రదానం చేశారు. పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు పోచం కిష్టమ్మ-సత్తయ్య జ్ఞాపకార్థం వరుసగా రూ.8,000, రూ.6,000, రూ.4,000 నగదు పురస్కారాలు అందించారు. 6వ నుంచి 9వ తరగతి



విద్యార్థులకు కొణతం రాధాబాయి కోదండరావు మెమోరియల్ తరపున ప్రొఫెసర్ కొణతం చక్రధర్ రావు, కొణతం దామోదర్ రాయుడు ఆధ్వర్యంలో ప్రథమ స్థానం పొందిన వారికి రూ.4,000, ద్వితీయ స్థానం సాధించిన వారికి రూ.3,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి గుజ్జ సోమనరసయ్య, కార్యవర్గ సభ్యులు ఎం. సోమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చాలని నాగిరెడ్డిపల్లిలో రైతుల ధర్నా

**భువనగిరి రూరల్ మార్చి 2 ప్రభాత వార్త**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలలో ఘోరంగా విఫలం అయిందని, హామీలలో భాగంగా రైతు బంధు,యూరియా సరఫరాలో రైతులను మోసం చేయదాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ నాయకులు సోమవారం భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాబన చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా హామీలు అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలు చేయడం టిఆర్ఎస్ కు కొత్తేమీ కాదని ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులతో కలిసి నిరసనలు, రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జక్కా రాఘవేందర్ రెడ్డి,చందుపట్ల మాజీ సింగిల్విండో చైర్మన్ భల్గూరి మధుసూదన్ రెడ్డి, సర్పంచులు పడాల వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య, కంకల లలిత కిష్టయ్య,ర్యాకల సంతోష శ్రీనువాస్, నాగెల్లి గిరిజ రమేష్ గౌడ్, కొండూరి దానమ్మ, సత్యనారాయణ గౌడ్,,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్బగాని వెంకట్ గౌడ్,మద్ది బుచ్చి రెడ్డి, చిందం మల్లికార్జున్,సుబ్బూరు రమేష్,రాసాల మల్లేశం, నోముల మహేందర్ రెడ్డి,అంకర్ల మురళి చిన్నం పాండు, కడమంచి ప్రభాకర్, మట్ట ధనుంజయ్య చింతల శంకర్ గౌడ్, సుధాకర్ నాయక్ సాబాన్కార్ వెంకటేష్, కునుసోత్ రెడ్డి నాయక్, కూనూరు ఆంజనేయులు,పడమటి జైపాల్ రెడ్డి, జిట్టా లక్ష్మా రెడ్డి,చింతల వెంకట్ రెడ్డి,ఎలిమినేటి విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడిన మహానేత, మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన శ్రీపాదరావు జయంతి కార్యక్రమం గౌరవప్రదంగా జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ అధికారులతో కలిసి ఆయన ఆశయాలను గుర్తుచేసుకున్నారు.కలెక్టర్ మాట్లాడుతూ, పేదలు, బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో దుద్దిళ్ళ శ్రీపాదరావు ఎప్పుడూ ముందుండేవారని తెలిపారు. శాసనసభ్యుడిగా ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తూ, అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేశారని కొనియాడారు. ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శమని అన్నారుశ్రీపాదరావు చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజలకు మరింత నిబద్ధతతో సేవలందించాలని అధికారులు, సిబ్బందికి కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజా సేవలో నిజాయితీ, అంకితభావం ఎంత ముఖ్యమో ఆయన జీవితం ద్వారా స్పష్టమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పరిపాలనాధికారి అంజిరెడ్డి, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని శ్రీపాదరావు సేవలను స్మరించుకుని నివాళులర్పించారు.

## భువనగిరి వార్త

# దరఖాస్తు చేసుకున్న వారికి పింఛన్ లు మంజూరి చేయాలి

**బీబీనగర్, మార్చి 2 ప్రభాతవార్త**



:పింఛన్ ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే పింఛన్ మంజూరు చేయాలని రాఘవపురం గ్రామ వార్డు సభ్యులు జక్కి నగేష్ కోరారు. మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు గ్రామస్తులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బండారి అశ్విని రాఘవేందర్ గౌడ్, బుయ్య పాండు, గుంటిమిది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

**బీబీనగర్, మార్చి 2 ప్రభాతవార్త:**



ప్రమాదవశత్తు కార్మికుడికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని నెమురగొముల గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ ఎం. ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నెమురగొముల గ్రామ పరిధిలోని ఆర్కిడ్ క్రషర్ లో (హిటాచి నడిపే కార్మికుడు) పనిచేస్తున్న నేతాజీ నగర్, గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన జితేంద్ర కుమార్(35) హిటాచి నడుపుతుండగా ప్రమాదవశత్తు అతడి పై రాయి పడగా కళ్ళకు, మెడకు బలమైన గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. నిరంజన్ ప్రధాన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# బైక్ ర్యాలీకి తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**మోత్కూర్ రూరల్ మార్చి 2 ప్రభాతవార్త**



తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు పిలుపుమేరకు తిర్మలగిరి మున్సిపాలిటీ లో నిర్వహించిన బైక్ ర్యాలీకి మోత్కూరు మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సోమవారం భారీ ఎత్తున తరలి వెళ్లారు.కార్యక్రమం లో పాల్గొన్న మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, దతప్పగూడెం సర్పంచ్ గుండు యాదగిరి, పనకబండ గ్రామాశాఖ అధ్యక్షులు బత్తిని ధర్మయ్య, సదర్శపూర్ గ్రామాశాఖ అధ్యక్షులు పల్లెర్ల భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లెంకల వేణు,సుదగాని పాండు,ఎడ్ల భగవంత్,పసునూరి సత్తి రెడ్డి,మోతె విజయ్ రెడ్డి,తొంట నరేష్, బూడిద ప్రవీణ్, కురిమెటి విక్రమ్, మోతె నరేందర్ రెడ్డి, బట్టు ముత్తయ్య,ఎలుగు సతీష్, తొంట నరేందర్,రాంపక రాము, మోతె సంజీవరెడ్డి,రచ్చ వెంకట్ రెడ్డి, ఎగామటి వెంకట్ రెడ్డి, మల్లేపల్లి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పాల ఉత్పత్తుల ద్వారా ఆదాయం పొందాలి

**మాడుగులపల్లి, మార్చి 2 ప్రభాతవార్త**

పశు సంవర్ధక శాఖ,పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో,మండలంలోని ఇసుకభావి గూడెం గ్రామంలో, పాడి రైతుల సంక్షేమం కోసం పాడి ఉత్పత్తుల పెంపుదలకు,పాడి రైతుల, ఆర్థికంగ అభివృద్ధి చెందాలంటే, పాల ఉత్పత్తులు, పెరగాలని అందుకు పశువులలో, వ్యాధుల నివారణకు ఎప్పటికప్పుడు, చర్యలు చెప్పట్టాలని, పశువులలో, గొర్రెలలో, మేకలలో, ఆవులలో, కోళ్లలో వచ్చే వ్యాధులను ముందే పసిగట్టాలని, వాటిపై పాడి రైతులు అవగాహన కలిగి ఉండాలని, అందుకు గ్రామంలో ఉచిత గర్భకోశ చికీత్సలను నిర్వహించినట్లు సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ శిభిరం లో దాదాపు 40 దూడలకు నట్టల మందులను వేసినట్లు, దాదాపు 50 గేదలకు పలు రకాల చికిత్సలు చేసినట్లు పశు



వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు.కార్యక్రమం లో,గ్రామస్థులు పాడి రైతులు. మల్లా రెడ్డి, మేడి ప్రవీణ్, పుట్టల బిక్షం, తంగేళ్ల సంజీవ రెడ్డి, రాచూరి వెంకటయ్య, వల్లపు దాసు అశోక్ తదితరులున్నారు.

## ఆత్మ రక్షణ కి కరాటే ఎంతో ఉపయోగకరం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి మార్చి 2 ప్రభాతవార్త**

ఆత్మ రక్షణకి కరాటే ఎంతో ఉపయోగకరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన కరాటే బెల్టుల ప్రధానోత్సవంలో సినిమా హీరో సుమన్ తో కలిసి కరాటే బెల్ట్ సర్టిఫికెట్ లు ప్రధానం చేసి వారు మాట్లాడారు. బాల బాలికల ఆత్మరక్షణకు శారీరక మానసికంగా ధృడత్వానికి కరాటే శిక్షణ ఎంతో అవసరం అన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులు చదువుతో పాటు కరాటే బాక్సింగ్ శిక్షణలు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్ మనోజ్



నాయక్,మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, నాయకులు సా రెడ్డి శంకర్ రెడ్డి కార్యక్రమం నిర్వాహకులు, కౌన్సిలర్ బూడిద సైదులు, కరాటే మాస్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ వయసుకు మాత్రమే

**మాడుగులపల్లి, మార్చ్ 02ప్రభాతవార్త**



ఉద్యోగ విరమణ వయసుకు మాత్రమే నని, మనసుకు కాదని,విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, గొప్ప ప్రయోజకులైనప్పుడు ఆ పేద పెదపిల్లల కళ్ళల్లో, వారిని కన్న తల్లిదండ్రుల కళ్ళలో, విద్యబుద్దులు నేర్పిన గురువులుగా ఎంతో సంతృప్తి కలుగుతుందని,సోమవారం పాములపాడు జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు నంద్యాల లక్ష్మా రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమం లో,పాఠశాల ఇంచార్జి హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు.విప్లవాల పురిటి గడ్డ, పాములపాడు గ్రామానికి చెందిన నంద్యాల లక్ష్మా రెడ్డి పట్టుదలతో,పాఠశాల విద్య పూర్తయ్యాక, ఉస్మానియా దూర విద్యలో డిగ్రీ, బి ఈడి ని పూర్తి చేసి, ఉపాధ్యాయ వృత్తిలో చేరి, గత 30 సంవత్సరాలుగా, వివిధ ప్రాంతాలలో విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పి నేడు పదవి విరమణ పొందిన సందర్బంగా వారికీ శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో ఘనంగా సన్మానించిన తోటి ఉపాధ్యాయులు.శ్రీనివాస్, సుమతి, సతీష్ కుమార్, కోటి రెడ్డి, సోమాని, పిజికల్ డైరెక్టర్ కస్తూరి రవీందర్, జూనియర్ అసిస్టెంట్ సాంబయ్య, సైదులు, గ్రామ సర్పంచ్ అంజయ్యా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, బంధు మిత్రులు, విద్యార్థిని విద్యార్థులున్నారు.

## ఊటుకూరు ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి2**



మండలంలోని ఊటుకూరు గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం సోమవారం ఘనం గా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రజా ప్రతినిధులుగా ఉన్నతా ధికారుల గా వ్యవహరించి ఒక్కం రోజు బాధ్యతలను స్వీకరించారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ పాలన వ్యవహారాలను చక్క దిద్దుతూ తమలోని నాయకత్వ పటిమను చాటారు.స్వపరి పాలన దినోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి అలరించారు. ప్రధానోపాధ్యాయులుగా వినయ్,డి ఈ ఓ గా ప్రణిత, ఏం. ఈ ఓ గా భార్గవి,అధికారి గా హిమబిందు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కానసాని సైదులు,బొమ్ము ఉపేందర్,, శంకరా చారి, వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ వసుమతి నరసింహా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు.

## బుద్ధునితో నా ప్రయాణం నాటకం విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవా**



మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతిలో ఈనెల 3న సాయంత్రం 6 గంటలకు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు ప్రదర్శించే “బద్ధునితో నా ప్రయాణం“ నాటకాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు డాక్టర్ మువ్వా రామారావు, డాక్టర్ జాడి రాజులు అన్నారు. సోమవారం స్థానిక మిర్యాలగూడ లోని విజేత డిగ్రీ కళాశాలలో జ్యోతి హాస్పిటల్ లో ప్రచార నిమిత్తం పోస్టర్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు ఈ నాటకం చూసి జీవిత సత్యాన్ని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, జె.కొండల్ రెడ్డి, బొప్పని నగేష్, కందుకూరి సుదర్శన్, డేగ వీటి,హరికృష్ణ, మధు, అఖిల్, అజయ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## నేటికీ రైతు భరోసా అందక రైతుల ఇక్కట్లు



**మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా నిధులు నేటికి అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ తెలిపారు. సోమవారం జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట పెట్టుబడికి ముందుగా అందించాల్సినటువంటి రైతు భరోసా నిధులు పంట కోత దశకు వచ్చిన ప్రభుత్వం నేటికీ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో వేయకపోవడం బాధాకరమన్నారు. రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, సతీష్, రవీందర్, సావిత్రి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ




## ఈద్గా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలో గల ముస్లిం మైనారిటీల ఈద్గా (ఖభరస్తాను) పారిశుధ్య పనులను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)సందర్శించి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి పనులను పరిశీలించారు.రంజాన్ పర్వదినం వరకు పరిసరాలు పరిశుభ్రంగా చేయాలని సూచించారు. సోమవారం ఉదయం ఈద్గాలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో అల్పాహార సమయంలో ముచ్చటించారు. ఎమ్మెల్యే తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్లు జావిద్, హామీదుద్దీన్ (మోయిజ్) సలీం, ఫారూఖ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు చిలుకూరు బాలు, అబ్దుల్లా, అయూబ్, ఇమ్రాన్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

## మేడవరపు సతీష్ కుమార్ సేవలు అభినందనీయం

**మాడుగులపల్లి, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఎంత సంపాదించినా, ఎన్ని ఉద్యోగాలు చేసిన రాని, సంతృప్తి ఈ ఒక్క ఉపాధ్యాయ వృత్తిలోనే ఉందని,తల్లి తండ్రి, దైవం తరువాత గురువులకే ఆ స్థానం,లభిస్తుందని,1995 లో,ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టాకా, జిల్లాలోని అనేక గ్రామాలలో, ప్రాంతలలో విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి, ఎందరో విద్యార్థులను తీర్చి దిద్దారాని,ఈ ప్రయాణ గట్టం లో 2026 ఫిబ్రవరి 28న చివరి వర్కింగ్ డే కావడం తో, తోటి ఉపాధ్యాయులు, సోమవారం, పాఠశాల ఆవరణం లో శాలువాలతో ఘనంగా సన్మానించిన, పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయు లు వెంకటేశ్వర్లు, పిడి కస్తూరి రవీందర్,తోటి ఉపాధ్యాయు లు, గ్రామ సర్పంచ్ కూనుకుంట్ల అంజయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్. విద్యార్థిని విద్యార్థులు న్నారు

## పోలీస్ స్టేషన్ కు చేరిన 10వ తరగతి ప్రశ్నా పత్రాలు

**మిర్యాలగూడ,మార్చి 2 ప్రభాతవార్త**

ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి సెట్ । ప్రశ్నాపత్రాలు సోమవారం మిర్యాలగూడ కు వచ్చాయి. ప్రశ్నపత్రాలను మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మిర్యాలగూడ మండల విద్యాధికారి ధర్మా నాయక్, పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య యాదవ్ , బొడ్డు సైదులుల ఆధ్వర్యంలో చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారుల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు తాళం వేసి సీలు వేయడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

# ఇరాన్‌పై దాడి అమానుషం

**సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు**



**నేరేడుచర్ల మార్చి 2 ప్రభాతవార్త** ఇరాన్ పై దాడి చేయడం అమానుషమని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు సోమవారం అన్నారు,ఇరాన్ ప్రజలపైన, ఆ దేశ సుప్రీం ఖమేనీ నివాస భవనంపై దాడిచేసి, హత్య చేయడం, పాఠశాలలపై బాంబులు వేసి పిల్లల్ని చంపడం సామ్రాజ్యవాద దురహంకారానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ఈ దాడులు ఇరాన్ దేశ సార్వభౌమాధికారాన్ని, ఐక్యరాజ్య సమితి నిబంధనావళిని, అన్ని అంతర్జాతీయ ఒప్పందాలనూ దారుణంగా ఉల్లంఘించడమేనని తెలిపారు. ఈ దాడులను ఖండించాలని ప్రజాతంత్రవాదులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల వెనిజులా అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను సొంత నివాసం నుండే కిడ్నాప్ చేసి అమెరికాలో నిర్బంధించారని పేర్కొన్నారు. వెనిజులా ఆయిల్ వనరులపై ఆధిపత్యం తమదేనని ట్రంప్ ప్రకటించడం ద్వారా తన అసలు స్వరూపం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే క్యూబాపై కూడా అమెరికా పలు బెదిరింపులకు పాల్పడుతోందని ఆగ్రహించారు. గాజాపై దాడులు చేసి నరమేధం సృష్టించిన ఇజ్రాయెల్, శాంతి ఒప్పందం కుదిరిందని ప్రకటించాక కూడా గాజాపై దాడులు ఆపలేదని పేర్కొన్నారు. ఇరాన్‌పై దాడి అసలు లక్ష్యం గల్ఫ్‌లో ఉన్న సహజ వనరు లన్నింటినీ స్వాధీనం చేసుకోవడమేనని వెల్లడించారు. అమెరికన్ సామ్రాజ్యవాదం చేసిన దురాగతాల ఫలితంగానే ఉగ్రవాద సంస్థలు పుట్టాయని, నేడు వాటిని సాకుగా చూపి వివిధ దేశాలపై దాడులు చేస్తున్నదని తెలిపారు. ఆయా దేశాల వనరులను కాపాడుకునేందుకు తమకు తోచిన రీతిలో పోరాడుతున్న ప్రభుత్వాలను అమెరికా బలవంతంగా లొంగదీసుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు

# ఈనెల 5న గోపయ్య, తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం

**నేరేడుచర్ల మార్చి 2 ప్రభాతవార్త**





నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో ని శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ దేవాలయంలో ఈనెల 5 న పంచమ వార్షికోత్సవానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు, పంచమ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, ఆలయ పూజారి కోలాచన దిలీప్ కుమార్, గ్రామ పురోహితులు హరి సురేష్ శర్మ ల ఆధ్వర్యంలో 5 న ఉదయం 6 గంటలకు మంగళ వాయిద్యం, సుప్రభాత సేవ, ఉదయం 8 00 గంటలకు విగ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనము, రక్షాబంధనం, మండప ఆవహన, సర్వతో భద్రత మండపారాధన, ఉదయం 10 గంటలకు బాల భోగము, నివేదన, తీర్థ ప్రసాద వినియోగాలు, 1030 గంటలకు జపాలు, హోమములు, నరసింహ సుదర్శన సకల దేవతల మూలమంత్ర హవనములు, పూర్ణాహుతి, పంచామృత అభిషేకము,పట్టు వస్త్ర అలంకరణ, 1200 గంటలకు శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం, అనంతరం గ్రామ సర్పంచ్ చింతకుంట్ల వీరారెడ్డి పద్మ లసహకారంతో అన్న ప్రసాద వితరణ, సాయంత్రం 400 గంటలకు పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు, ఈనెల 6 న బోనాలు సమర్పించనున్నట్లు, పంచమ వార్షి కోత్సవ పూజా కార్యక్రమాలకు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయ లని ఆలయ కమిటీ కోరారు

# పిచ్చుకపై బ్రహ్మాస్త్రం

# పేదల ఇళ్ళు కూల్చి పైశాచిక ఆనందం

**ఇళ్ళు కోల్పోయిన బాధితులకు వెంటనే పునరావాసం కల్పించాలి**

**అంజిరెడ్డి భారాస మండలద్యక్షుడు**



పాలకీడు, మార్చి, 02, ప్రభాతవార్త కమ్మం కలక్టరేట్ సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతాన్ని పూర్తిగా ధ్వంసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలపై ఎందుకీ కక్ష సాదింపని పాలకీడు మండల బారాస పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి ప్రశ్నించారు. మండల కేంద్రంలో విడుదల చేసిన ప్రెస్ నోట్ లో ఆయన మాట్లాడుతూ .పేద ప్రజలకు నిలువ నీడ లేకుండా చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శలు గుప్పించారు. ముందస్తు నోటీసులు లేకుండా కనీస సమయం ఇవ్వకుండా పేదల ఇళ్లపై మెరుపు దాడి చేసి నిరాశ్రయులను చేశారని మండిపడ్డారు. పైసా పైసా కూడబెట్టి కట్టుకున్న ఇళ్లను క్షణాల్లో కూల్చి పేదల ఉసురు పోసు కుంటున్నాడనీ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ చూపిన 6 గ్యారంటీలకు ఆకర్షితులై అధికారం ఎక్కించిన ప్రజలను అరిగోసలు పెడుతున్నారని దుయ్య బట్టారు. ఇల్లు కోల్పోయిన ప్రజలకు వెంటనే పునరావసం కల్పించి,నిత్యావసరాలు అందించాలని. ప్రతి ఒక్కరికి పది రోజుల్లో ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా ఇల్లు నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

# గరిడేపల్లి మత్స్యశాఖ చైర్మన్ గా దశరథ్

**గరిడేపల్లి, మార్చి 2, ప్రభాతవార్త :**

గరిడేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ చైర్మన్ గా చామకూరి దశరథను సోమవారం డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి 3సంవత్సరాల క్రితం ఎన్నికలు జరగగా కొన్ని రాజకీయ విభేదాలతో చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. అప్పటి నుండి నేటి వరకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి డైరెక్టర్లు గెలిచినప్పటికీ చైర్మన్, వైస్ చైర్మన్, ప్రధాన కార్యదర్శి లేకుండానే కొనసాగింది. ఎట్టకేలకు డైరెక్టర్లు ఒకే తాటిపై కొచ్చి చైర్మన్, చామకూరి దశరథ్, వైస్ చైర్మన్, ప్రధాన కార్యదర్శి లను ఎనిమిది మంది డైరెక్టర్ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేడు జిల్లా కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక కార్యాలయంలో అధికారకంగా దశరథను ఎన్నుకోవడం జరిగింది. డిఎఫ్ఓ బానోతు నాగులు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ ప్రధాన కార్యదర్శులకు నియామక పత్రంతో పాటు బైలాను అధికారకంగా అందించారు. వైస్ చైర్మన్ గా ప్రధాని వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా కీసర పుల్లయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ ప్రధాని సైదులు, డైరెక్టర్లు జిట్టబోయిన సంతు, ప్రధాని అమరయ్య, మేడారపు సైదులు, ప్రధాని వీరస్వామి, మత్స్యశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**నేరేడుచర్లమార్చి 2 ప్రభాతవార్త**



నేరేడుచర్ల పట్టణము మండలంలో వివిధ పాఠశాలలో సోమవారం సోపరిపాలన దినోత్సవం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు, మండలంలోని చింతకుంట్ల ప్రభుత్వ పాఠశాలలో, పట్టణంలోని శ్రీవాణి, అంజలీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన సూపర్ పాలన దినోత్సవంలో విద్యార్థులు నిజమైన అధికారులుగా రాజకీయ పార్టీల నాయకులుగా ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు, ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలను బోదించారు. శ్రీవాణి, అంజలీ స్కూల్ యజమాన్యం వివిధ శాఖల అధికారులు, రాజకీయ వేశదారణతో కార్లలో పట్టణంలోని వీధులలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారుల విచిత్ర వేశదారణ పలువురిని అలరించింది, ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ లు కొణతం సీతారాం రెడ్డి అలక సైదిరెడ్డి పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# పోలీస్ స్టేషన్‌కు చేరిన పది ప్రశ్నాపత్రాలు

**నేరేడుచర్లమార్చి 2 ప్రభాతవార్త**



ఈనెల 14 నుండి ప్రారంభమయ్యే పదవతరగతి పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా ప్రతాలు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ కుచేరుకున్నాయి. నేరేడుచర్ల పట్టణంలో మొత్తం 676 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నందున నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 190 మంది విద్యార్థులు ప్రగతి ఇంగ్లీష్ మీడియంలో 180, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 160, శ్రీచైతన్య పాఠశాలలో 146 మంది పరీక్ష వ్రాయనున్నారు. ఈ ప్రశ్నాపత్రాలను గరిడేపల్లి ఎంఈవో, రూట్ ఆఫీసర్ చత్రునాయక్ అందజేయగా వాటిని ట్రంక్ పెట్టెలో పెట్టి పోలీస్టేషన్ లో భద్రపరిచారు. కార్యక్రమలో పరీక్షా కేంద్రాల సీఎస్ లుబట్టు మధు, పిచ్చయ్య, వెంకటశ్వరరావు, నాగమణి, డిఓలు రషీదాఖాన్, సిహెచ్ వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, రాములు ఉన్నారు.

# పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

**హుజూర్ నగర్ రూరల్, మార్చి 02,ప్రభాతవార్త**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ నల్ల కట్ట సంతాన కామేశ్వరీ దేవి సమేత శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం లో 20262027 సంవత్సర శ్రీ పరాభవ నామ సంవత్సర సనాతన పంచాంగం దేవాలయం తరుపున సోమవారం గోపాలపురం ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు అలహరి నర్సింహచార్యులు, మిర్యాల గూడ శ్రీ లలిత పీఠాధిపతి బ్రహ్మ శ్రీ సిద్ధి వీరబ్రహ్మ చారి స్వామి, బూరుగడ్డ గ్రామం వేణుగోపాల స్వామి దేవాలయం అర్చకులు ముడుంబై హరీష్ కుమార్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిమట సైదులు, అర్చకులు శ్రీకాంత్ శర్మ, లక్ష్మణా చారి, భాస్కర్, సుఖేష్ , వివిధ ప్రాంతాల పురోహితులు పాల్గొన్నారు

# వెంకట్రామాపురంలో విషాధఛాయలు

**బాధిత కుటుంబాన్ని ఓదార్చిన ప్రజాప్రతినిధులు**

**మేళ్ళచెరువు మార్చి 2 ప్రభాతవార్త :** మండలంలోని వెంకట్రామాపురం గ్రామములో కాసాని గోపయ్య కుమారుడు వరుణ్ 7 సంవత్సరాల బాలుడు ఆదివారం పాఠశాలకు సెలవు సంధర్భముగా పాతవెల్లటూరులో గల అమ్మమ్మగారి ఇంటికివెళ్ళి కృష్ణానది సమీపాన ఆటలాడుతూ నదిలో నీటిలో జారీ పడిపోవటంతో మృతి చెందినాడు. దీనితో వెంకట్రామాపురం గ్రామమంతా విషాదచాయలు నెలకొన్నాయి. సోమవారం సర్పంచ్ బేతా రామిరెడ్డి, ఉపసర్పంచ్ షేక్ కరీం, కార్యదర్శి ఆకాశపు పవన్కుమార్ తో పాటు గ్రామపంచాయితీ పాలకవర్గం, గ్రామపెద్దలు, గ్రామప్రజలు దుఃఖసాగరంలో ఉన్న బాధిత కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.

## నిరాహార దీక్ష కరపత్రం ఆవిష్కరణ.

ఆలేరు, మార్చి 2, (ప్రభాతవార్త :

ఎస్సీల సంక్షేమ పథకాల అమలు సాధనకై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) ఆధ్వర్యంలో మాదిగ దండోరా నిరాహార దీక్ష కరపత్రాన్ని ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లాలో మండల అధ్యక్షులు ముద్దపాక కృష్ణ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 9న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లకు ఎస్సీల సంక్షేమ పథకాల అమలుకై మెమోరండాలు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఎస్సీ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు , సంఘీ స్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక సురేష్ , మండల అధికార ప్రతినిధి రామచర్ల సిద్దులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తర్పు నరేష్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు లాజర్, మహేష్, గంపల విజయ్, అలవాల బాలకృష్ణ, బోగారం మురళి, గొల్లపల్లి రాజు, మద్దూరి సందీప్, సంగి మహేష్, గొల్లపల్లి దిలీప్ ,తదితరులు పాల్గొన్నారు.

## టీపీవో ను సస్పెండ్ చేయాలని ధర్నా...



ఆలేరు, మార్చి 2,(ప్రభాతవార్త :

ఆలేరు మున్సిపాలిలో విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి ఇళ్ల నిర్మాణ అనుమతులలో అవక తవకులకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు చేస్తున్నారని ఆయనపై వెంటనే విచారణ జరిపించి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేస్తూ భారత్ నగర్ కాలనీ ప్రజలు సోమవారం ఆలేరు మున్సిపాలిటీ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 8వ వార్డులో నూతనంగా ఇల్లు నిర్మాణం చేస్తున్న వ్యక్తి రోడ్డును ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేస్తున్న విషయమై మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసేప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. టిపిఓ విరస్వామి ఏకపక్షంగా రోడ్డును ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేసిన వ్యక్తి వద్ద డబ్బులు తీసుకొని ప్రజలు నడిచే దారికి ఇబ్బందులు గురయ్యే విధంగా వ్యవహరింస్తున్నారని ఆరోపించారు.ఆయన పై వెంటనే విచారణ జరిపించి చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు జంపాల దశరథ, ఎగ్గిడి సంపత్, ఎగ్గిడి శ్రీనివాస్, చీర శ్రీనివాస్, ఎగ్గిడి పుల్లయ్య, మైల వెంకటేష్, కటకం హరి, కటకం విజయ్, బేతి గణేష్,దయ్యాల సంపత్, ఉమా,లక్ష్మి బాలమని, విమల, ఉన్నారు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి ,మార్చి2 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా ఒక్కరోజు విధుల నిర్వహణ పాత్రను చురుకుగా నిర్వహించారు. ప్రధానమంత్రిగా సాత్విక్, ముఖ్యమంత్రిగా ప్రేమ్ కుమార్,విద్యాశాఖ మంత్రిగా మధుబాబు, ఎమ్మెల్యేగా సందీప్, కలెక్టర్గా శ్రవణ్,సర్పంచ్ గా అమృత్, ఉపాధ్యాయులుగా మంచి పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఛైర్మన్ భవిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## పారుపల్లి లో ఇఫ్తార్ విందు



రాజాపేట, మార్చి 2 ప్రభాతవార్త

రాజాపేట మండలం పారుపల్లి గ్రామంలో ముస్లిం సోదరులతో కలిసి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సట్టు తిరుమలేష్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లిం సోదరులకు మరింత ప్రేమ అనురాగాలు పెంపొందించేందుకు స్నేహం బలపడేందుకు ఇఫ్తార్ విందులు దోహదపడతాయన్నారు. ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెహబూబ్ అలీ,ఖాసిం, అక్బర్, అజ్గర్, జహంగీర్, బొందుగుల ఉప సర్పంచ్ అబిద్, నజీర్, సలీం, ఆజాద్, వహీద్, గుడుసాహెబ్ తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ ను సత్కరించిన జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం



రాజాపేట, మార్చి 2 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా విధుల్లో చేరిన అనురాగ్ జయంతి ని సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు కోడిదల నరేష్, ధరణికోట నరసింహ, ఎస్కే షబ్బీర్, గోలనుకొండ లాలయ్య, సింగారం రమేష్, వంగల రమేష్, జగిలాపురం ఐలయ్య, తిప్పల రమేష్ , బండారి శివకుమార్, ఎండి ఉస్మాన్, జయ సుధాకర్ లు పాల్గొన్నారు.

### బీర్ల ఐలయ్య నాయకత్వంలో గ్రామ అభివృద్ధికి కృషి :



రాజాపేట, మార్చి 2 ప్రభాతవార్త

కాంగ్రెస్ గ్రామంలోని అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూర్తి సహకారంతో పరిష్కరించనున్నట్లు నూతనంగా ఎన్నుకోబడిన నమిల కాంగ్రెస్ గ్రామ కమిటీ తెలిపారు. సోమవారం వారు మాట్లాడారు. అంతకుముందు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నెమిల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం అధ్యక్షునిగా ఉపాధ్యక్షుడిగా కార్యదర్శిగా కార్యవర్గార్గ ఎన్నుకున్నారు. అధ్యక్షుడు జెట్ట సిద్దులు, ఉపాధ్యక్షులు గా రాపోలుభాస్కర్ రెడ్డి, కార్యదర్శి, పోచంగల సుధాకర్, కోశాధికారి గడ్డం కృష్ణ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోషల్ మీడియా.. కార్యవర్గం లో వేముల జమాల్, పిడిశెట్టి మహేందర్, కొలిపాక బాలయ్య, కమ్మరి బాల లింగం, భాషమైన లోకేష్, వానరాసి మహేందర్, గరుకుల బిక్షపతి, బోయిని తిరుపతి, ఎండి జాకీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కొత్త కార్యవర్గాన్ని సర్పంచ్ పులి రాజు సత్కరించి అభినందించారు.

## స్వపరిపాలన దినోత్సవం

రాజాపేట మార్చి 2 ప్రభాతవార్త

రాజాపేట మండలంలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, నాయకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానిపాధ్యాయురాలు శోభ రెడ్డి గారు, ఉపాధ్యాయులు నవీన్ కుమార్, ప్రదీప్ ఖన్నా, రమేష్, ఆదిశేశవ, మల్లేశ, సంపత్ కుమార్, కొండల్ రెడ్డి, సౌజన్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



తుర్కపల్లి ,మార్చి 2 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో సోమవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ బొత్త రాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధుల నుండి 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు . గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇమ్మడి బాలరాజు ,వార్డు సభ్యులు గడిపే నరసింహులు జెల్ల గణేష్, దానబోయిన చందు, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి నవీన్, యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల వెంకటేశ్ యాదవ్, సాప కిష్టయ్య, కుంభం వెంకటేశం, జక్కుల శ్రీశైలం, ఆలేటి శ్రీశైలం, కృష్ణమూర్తి ,సిరిగిరి గణేష్ ,సాగర్ల బిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు



తుర్కపల్లి, మార్చి 2 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో సోమవారం హోలీ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగులు చల్లుకొని పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య ,శైలజ, రామలీల ,రాజేశ్వరి కల్పన, శిరీష, స్వీటీ రెడ్డి ,కవిత, నవనీత ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## శివాలయం లో ఏకాదశ రుద్రాభిషేకం

యాదగిరిగుట్ట మార్చ్ 02, (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం లోని శివాలయం లో సోమవారం సందర్భంగా ఏకాదశ రుద్రాభిషేకం ను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం లో గర్భగుడిలో గల



స్పటిక లింగానికి రుద్రం, నమకం, చమకం, మహాన్యాస పూర్వకమైన వేదమంత్రాల పఠనం చేసుకుంటూ పంచామృతాలతో అభిషేకం గావించారు. అనంతరం స్వామి వారికి వివిధ రకాల పుష్పల మాలికతో శోభయా మానంగా అలంకారం చేసి స్వామి వారి 108 నామాలతో అష్టోత్తరపూజలు నిర్వహించారు. అలాగే స్పటిక లింగానికి హారతిని ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలను వినియోగం చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ సిద్ధాంతి, నాగరాజు శర్మ, శ్రీధర్ శర్మ, ఆలయ అధికారులుదొర్బల భాస్కర్ శర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, మార్చి 02, ప్రభాతవార్త:**
దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన , క్రీడా శాఖ ఆధ్వర్యంలో ,సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు. స్పీకర్ గా ఆయన నిష్పాక్షి కత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వలక్షణ ాలుగా, నిలి చాయన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదా యకంగా, నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, ఆర్డీఓ వేణు మాధవరావు, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి , జడ్పీ సీఈఓ శిరీష, డిఎంహెచ్వో వెంకటరమణ, డిఎమ్ఓ నాగేశ్వర శర్మ, ఇత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

## ఇంటిదొంగల భరతం పడతాం

**దళిత బంధు దళారుల సంగతి తేలుస్తాం.**



**తిరుమలగిరి మార్చి 2 ప్రభాతవార్త.**
తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లోగెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు నినాదాలతో జై కాంగ్రెస్ జై కాంగ్రెస్ అంటూ నినాదాలు హోరెత్తాయి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుండి మున్సిపల్ కార్యాలయానికి భారీ ర్యాలీతో చేరుకున్నారు. ఈ సందర్భంగా 5వ వార్డు నుంచి తిరుమణి యాదగిరి, 6వ వార్డు నుంచి కేసిడి కవిత వెంకటరెడ్డి, 7వ వార్డు నుంచి బత్తుల శ్రీనివాస్, 8వ వార్డు నుంచి చిలుక వెన్నెల, 9వ వార్డు నుంచి కన్నెబోయిన మల్లయ్య యాదవ్ కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ చెందిన 4వ వార్డు కౌన్సిలర్ సభ్యురాలు బత్తుల శకుంతల కూడా ప్రమాణ స్వీకారం చేయడం గమనార్హం. వీరందరితో మున్సిపల్ కమిషనర్ రామచంద్రావు రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేయించారు. దళిత బంధు దళారుల సంగతి తీర్చేస్తాం. మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం అనంతరం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పేరుతో దళితులను మోసం చేశారని దళితులకు రావలసిన పైసలు జిఎస్టి పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని వారందరినీ త్వరలోనే బయటపెడతామని ఆయన అన్నారు ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి దళితులకు రావలసిన మొత్తాన్ని దళితులకు వచ్చే విధంగా చేస్తామన్నారు లేని ఈడుల వారికి జీఎస్టీ పేరుతో మోసం చేసినందుకు శిక్షపడేలా కేసును నమోదు చేయిస్తామని ఆయన అన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో ఓడిపోయిన కౌన్సిలర్ అభ్యర్థులకు మున్సిపాలిటీ వార్డు ఇన్చార్జిగా ఉంటారని ఇందిరమ్మ ఇండ్లు గాని సిసి రోడ్లు గాని డ్రైనేజీలు గాని వారు చెప్పిన విధంగానే పనులు సాంక్షన్ చేయిస్తానని ఆయన అన్నారు మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయిన మాత్రాన వారి బాధ్యత లేదనుకోవద్దని ఆయన అన్నారు గెలిచినంత మాత్రాన ఒరిగేది కూడా ఏమీ లేదని మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే తను ముందుండి అభివృద్ధి చేయవలసిందిగా గుర్తు పెట్టుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి దుంపల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహణ అధ్యక్షులు జమ్మిలాల్ దుప్పిల్లి అబ్బాస్ కందుకూరి లక్ష్మయ్య వివిధ గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోస్టర్ మేళాలో టీజీ మోడల్ స్కూల్ విద్యార్థికి ద్వితీయ స్థానం

**తిరుమలగిరి మార్చి 2 ప్రభాతవార్త.**



అనంతారం యవ్వన దశ హెచ్ఐవీ/ఎయిడ్స్ మరియు జీవన నైపుణ్యాలు అనే అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి పోస్టర్ మేళా పోటీలలో టీజీ మోడల్ స్కూల్, అనంతారం విద్యార్థి జె. భర్గవ్ (9వ తరగతి) ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు కీర్తి తెచ్చిపెట్టాడు. సమాజంలో అవగాహన పెంపొందించడానికి అవసరమైన సందేశాలను సృజనాత్మకంగా, ఆకర్షణీయంగా తన పోస్టర్ ద్వారా వ్యక్తపరిచిన భర్గవ్‌ను న్యాయనిర్ణేతలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్ విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ, యువతలో ఆరోగ్య అవగాహన మరియు జీవన నైపుణ్యాలపై స్పష్టమైన అవగాహన ఉండటం అత్యంత అవసరం. భర్గవ్ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది అన్నారు బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయులు జమీలా బేగం , బి.మోహన్ మరియు వి.రాజు విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు భర్గవ్ సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయం పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అభిప్రాయపడ్డారు.

## తప్పుడు అర్హతలతో ప్రాక్టీస్

**ఆపిల్ డయాగ్నస్టిక్స్ సీజ్. డా. కిరణ్ కుమార్ సోమపై కేసు నమోదు**

**.సూర్యాపేట,మార్చి 2 ప్రభాతవార్త**
: పట్టణంలోని ఆపిల్ డయాగ్నస్టిక్స్ అండ్ స్కాన్ సెంటర్‌కు సంబంధించి తప్పుడు విద్యా అర్హతలు సమర్పించడం, చట్టవిరుద్ధంగా సోనాలజిస్ట్‌గా ప్రాక్టీస్ చేయడం వంటి ఆరోపణలపై జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ నిర్వహించిన విచారణలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. హైకోర్టు ఉత్తర్వుల మేరకు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ సమగ్ర దర్యాప్తు చేపట్టింది. విచారణలో డా. కిరణ్ కుమార్ సోమ సమర్పించిన విద్యా అర్హతలు తప్పుడు అని, సోనాలజిస్ట్‌గా ప్రాక్టీస్ చేయడానికి అర్హత లేదని కమిటీ నిర్ధారించింది. కమిటీ నివేదిక ఆధారంగా సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం జిల్లా వైద్యశాఖ అధికారులు ఫిబ్రవరి 28న ఆపిల్ డయాగ్నస్టిక్స్ అండ్ స్కాన్ సెంటర్‌ను సీజ్ చేశారు. అదేవిధంగా తప్పుడు అర్హతలు సమర్పించడం, చట్టవిరుద్ధంగా వైద్య సేవలు అందించడం, సంబంధిత చట్టాల ఉల్లంఘనలకు సంబంధించి మార్చి 2న సూర్యాపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డా. కిరణ్ కుమార్ సోమపై ఫిర్యాదు నమోదు చేశారు. ఈ కేసులో తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి. జిల్లాలో చట్టవిరుద్ధంగా వైద్య సేవలు అందించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పెండం వెంకటరమణ వెల్లడించారు.

## ఘనంగా ముందస్తు హోలీ సంబరాలు



**.నూతనకల్.. మార్చి 2 ప్రభాతవార్త.**
.మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రంగులు పూసుకుని హోలీ పండుగ జరుపుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, ముగుళ్ల వెంకటనారాయణ, బిక్కి రామన్న, మహమ్మద్ మథిన్, నల్లగొండ వెంకట్, ముగుళ్ల మధుసూదన్, సౌమ్య, , ప్రియాంక, , రాజేశ్వరి, నవ్య, సునీత, హేమలత, యాస్మిన్, ప్రియాంక, పావని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి-హైదరాబాద్ రూట్‌లో డైలీ ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సేవలు

**జాజిరెడ్డిగూడెం మార్చి 02 (ప్రభాత వార్త):**
మహబూబాబాద్ నుండి ప్రతిరోజూ ఉదయం 4:30 గంటలకు బయలుదేరే ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు కొరివి, మరిపెడ బంగ్లా, తుంగతుర్తి, అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, నకిరేకల్, నార్కెట్పల్లి మీదుగా ప్రయాణించి ఉదయం 10:40 గంటలకు హైదరాబాద్ మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) చేరుతుంది. ప్రయాణంలో అర్వపల్లికి ఈ బస్సు ఉదయం 7 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఎంజీబీఎస్ నుండి ఉదయం 11:30కి బయలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు అర్వపల్లికి చేరుతుంది.



అక్కడి నుంచి తుంగతుర్తి ద్వారా తిరిగి అదే రూట్‌లో సాగి సాయంత్రం 5:40కు మహబూబాబాద్ చేరుకుంటుంది. ఈ రోజువారీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి. కళ్యాణి సూచించారు.

## విద్యా కమిషన్ నివేదిక అశాస్త్రీయం

**ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్**

**.సూర్యాపేట, మార్చి 2 (ప్రభాత వార్త)**
: తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక శాస్త్రీయమని ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్, సంఘం ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డిలు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు బోలోపేతం కావాలంటే ఈ నివేదికను తిరస్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాహక్కు చట్టాన్ని పరిగణలోకి తీసుకోకుండా పాఠశాలల మూసివేత దిశగా ప్రతిపాదనలో సమర్పించిందని తెలిపారు. ప్రస్తుత విద్యా వ్యవస్థ బాగు గురించి సిఫారసు చేయవలసిన విద్యా కమిషన్ టీచర్ల వేతనాల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని తెలిపారు అభివృద్ధి చెందిన దేశాలలో విద్యా విధానాన్ని గురించి అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేయాలని చూసినప్పుడు అక్కడ ఉపాధ్యాయుల జీతాలు కూడా ఇక్కడ అమలు చేస్తే బాగుంటుందని కోరారు ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చూపకుండా కొత్త సమస్యలను సృష్టించే విధంగా నివేదిక ఉందని ఆవేదన వ్యక్తం చేశారు కమిషన్ నివేదికలో ఉపాధ్యాయుల జీతాలు ఎక్కువ అని పొందుపరచడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా విద్యా కమిషన్ నివేదికను మార్చి విద్యారంగ అభివృద్ధి దిశగా పనిచేయాలని కోరారు.



## ఘనంగా మోహన్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 2 ప్రభాత వార్త...**

ఎలిమినేటి మాధవరెడ్డి ప్రధాన అనుచరుడు చౌటుప్పల్ మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భీమిడి మోహన్ రెడ్డి 29వ వర్ధంతి వేడుకలను సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం మోహన్ రెడ్డి చేసిన కృషిని వారు కొనియాడారు. మోహన్ రెడ్డి పార్టీకోసం అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తలలో మంచి పేరు తెచ్చుకున్న నాయకులన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మునుగోడు నియోజకవర్గం మాజీ కోఆర్డినేటర్, చౌటుప్పల్ మండల



అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు యాట వెంకటేశం, టిడిపి మండల కార్యనిర్వా కార్యదర్శి తడక కోటేష్, మున్సిపల్ కమిటీ సభ్యులు చెరుకు అశోక్ గౌడ్, అంతటి కిష్టయ్య పాల్గొన్నారు.

## లింగ వారి గూడెంకు ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభం

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 2 ప్రభాత వార్త...**

స్తంస్థాన్ నారాయణపురం మండలంలోని లింగవారి గూడెం ప్రజలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ ను సోమవారం ఎమ్మెల్సీ నెలికంటి సత్యం జండా ఊపి ప్రారంభించారు. స్వయంగా బస్సులోనే ప్రయాణించి గ్రామానికి చేరుకొని ఆర్టీసీ బస్సు సేవలను ఉపయోగించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో నల్గొండ డిపో మేనేజర్ రమణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, తీర్పారి వెంకటేశ్వర్లు, గురిజే రామచంద్రం, బోల్గురి నరసింహ, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, మాజీ



జడ్పీటీసీ గోసుకొండ లింగయ్య, టిఆర్ఎస్ నాయకుడు కూసుకుంట్ల సత్తిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కత్తుల లక్ష్మయ్య,గ్రామ సర్పంచ్ కత్తుల జ్యోతి వాసు, ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**మోతె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**

.మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఉపాధి హామీ నిధుల కింద రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి దిశగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రేణుక, ఉపసర్పంచ్ మండవ గోపయ్య, వార్డు సభ్యులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కిన్నెర పోతయ్య, బతిని రాములు, జలగం నీలమ్మ, గ్రామ నాయకులు మద్ది భాస్కర్ రెడ్డి, కోరీపల్లి విక్రమ్, బయ్యా గంగరాజు, బూడిద మల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు బీరువా హుకరణ

**మోతె, మార్చి 2 ప్రభాత వార్త..**



మండల పరిధిలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు 1981-1986 పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలిసి రూ.15,000 విలువైన బీరువాను ఎంఈఓ గోపాలరావు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బహుకరణ చేశారు.తాము చదువుకున్న పాఠశాలకు తమవంతు గా భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోర్ర వెంకటేష్, వార్డు సభ్యుడు వినోద్, మాజీ జెడ్పిటిసి పి. పుల్లారావు, దొడ్డి మహేందర్ రెడ్డి, నూకల రవీందర్ రెడ్డి, రవీందర్, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, భద్రమ్మ, వనిత తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనాన్ని అంతర్జాతీయ విశ్వశాంతి కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**నాగార్జున సాగర్,(ప్రభాత వార్త మార్చి 2:**



ప్రపంచవ్యాప్త ఆధ్యాత్మిక అన్వేషకులకు తెలంగాణను ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో నిర్వహించిన ఖి3వ బుద్ధ ధమ్మ యాత్రఖి ముగింపు వేడుకలకు మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కల్బుర్గిలోని సిద్ధార్థ బుద్ధ విహార్ నుంచి ప్రారంభమైన ఈ ధమ్మ యాత్ర, శాంతి సందేశాన్ని చాటుతూ పవిత్ర నాగార్జునసాగర్ తీరానికి చేరుకోవడం సంతోషదాయకమని చెప్పారు ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ నేల మన నాగరికతకు గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి బుద్ధుని బోధనలే పునాది అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం బౌద్ధ వారసత్వ సంపదకు కొత్త జీవం పోస్తోందని వివరించారు.రాష్ట్రంలోని బౌద్ధ క్షేత్రాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతోందని మంత్రి వెల్లడించారు. ఫణిగిరి, నేలకొండపల్లి, ధూళికట్ట వంటి చారిత్రక బౌద్ధ క్షేత్రాలను బుద్ధవనంతో అనుసంధానిస్తూ ప్రపంచ స్థాయి యాత్రా అనుభవాన్ని కలిగిచ్చేలా పర్యాటక సర్క్యూట్‌ను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఆధునిక సాంకేతిక ద్వారా బుద్ధుని బోధనలను యువతకు చేరువ చేసేందుకు ఇక్కడ ఒక ఖిడిజిటల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ఖిను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అంతర్జాతీయ బౌద్ధ సమాజాన్ని ఆహ్వానించి, ఇక్కడ ఆరామాలు, ధ్యాన కేంద్రాలను నిర్మించడం ద్వారా బుద్ధవనాన్ని ఒక ఖివిశ్వశాంతి కేంద్రంఖి (విశ్వ శాంతి కేంద్ర )గా తీర్చిదిద్దుతామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అనిశ్చితితో నిండిన ప్రస్తుత ప్రపంచానికి బుద్ధవనం ఒక దారిచూపే దీపంలా నిలవాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,
బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటర్ ఆంజనేయ రెడ్డి, ప్రాజెక్ట్ సంఘ డైరెక్టర్ సాంగ్నాక్ కోవిడో, సాంస్కృతిక రాయబారి గగన్ మాలిక్, కలెక్టర్ చంద్రశేఖర్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, థాయిలాండ్, భారత్ నుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు, ప్రజాప్రతినిధులు , పెద్ద సంఖ్యలో బౌద్ధ ఉపాసకులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం

**మోతె, ఫిబ్రవరి 2 ప్రభాత వార్త...**



మోతె మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ మ్మ తిరుపతమ్మ తల్లి-గోపయ్య స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయాన్ని పుష్పాలతో అలంకరించి, వేద మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. దేవతల ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖశాంతులతో, ఆరోగ్యంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. 198687 ఏడో తరగతి పూర్వ విద్యార్థులు అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, ఏలూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మిక్కిలినేని సతీశ్‌బాబు, యుగంధర్‌రెడ్డి, పగడాల వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బొల్లం వెంకన్న, మల్లయ్య, నరేశ్, నవీన్, సాయి, రామకోటి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణ మహోత్సవాన్ని వీక్షి ంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ రామచందర్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 2 ప్రభాతవార్త**



చౌటుప్పల్ పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, ఎమ్మార్పీఎస్ తొలితరం నాయకుడు బోయ రామచందర్ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దళిత ఉద్యమాలలో బోయ రామచందర్ పాత్ర చాలా కీలకమైనదని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని, దళిత సమాజానికి మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు చిమకండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మాజీ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు సుక్క అర్జున్, సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య గౌడ్, ఏవో ముత్యాల నాగరాజు, బోయ సృజన్ భరద్వాజ్, నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు



**చిట్యాల రూరల్, మార్చి 02, ప్రభాతవార్త :** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు అధికారులుగా, అనధికారులుగా, ప్రజాప్రతినిధులుగా పాత్రలను పోషించగా, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ వట్ల మోనిక జనార్థన్, ప్రధానోపాధ్యాయుడు ఆర్. వెంకన్న, ఉపాధ్యాయుడు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు పొగాకు అమ్మితే కఠిన చర్యలు

### పాఠశాలల పరిసరాల్లో ప్రత్యేక తనిఖీలు
### - ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై చర్యలు

ప్రమాదాల నివారణకు నల్గొండ చౌరస్తా వద్ద జిగ్‌జాగ్ బారికేడ్లు ఏర్పాటు




**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 02** నార్కెట్‌పల్లి మండలంలో మైనర్లకు పొగాకు ఉత్పత్తుల విక్రయంపై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నల్లగొండ జిల్లాను పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు మండల ఎస్సై పి. విష్ణుమూర్తి కిరాణా దుకాణాలు, పాన్ షాపుల యజమానులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.సోమవారం నాడు నార్కెట్‌పల్లి ఎస్సై విష్ణుమూర్తి ఆధ్వర్యంలో స్థానిక కిరాణా దుకాణాలు, పాన్ షాపుల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. మండల హెడ్‌క్వార్టర్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన పోలీసులు, ముఖ్యంగా పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న దుకాణాల్లో మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ పొగాకు సంబంధిత ఉత్పత్తులు విక్రయించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇదిలా ఉండగా, నల్గొండ చౌరస్తా వద్ద భారీ వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని గుర్తించిన పోలీసులు, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు జిగ్‌జాగ్ బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ చర్యతో ప్రమాదాలను తగ్గించి రోడ్డు భద్రతను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రజల సహకారంతో ట్రాఫిక్ నియమాలు, చట్టపరమైన నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తామని, జిల్లాలో అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

## శ్రీస్వయంభూ శివలింగమునకు ఏకాదశ రుద్రాభిషేకములు

**మేళ్ళచెర్వు మార్చి 02 ప్రభాతవార్త:**
స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సంధర్భముగా శ్రీస్వయంభూశివలింగమునకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిల్వఅర్చనలు, పంచామృత అభిషేకములు, మహాలింగార్చన, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాదవితరణ, విశేషఅర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణా ధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, సాయిమహేశశర్మ, కూనిరెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అప్పన్నపేటలో దొంగతనం

### 5 తులాల బంగారం, 35 తులాల వెండి అపహరణ



**గరిడేపల్లి, మార్చి 2, ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన బత్తిని సైదమ్మ నాలుగు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లి సోమవారం గ్రామానికి తిరిగి వచ్చింది. తన ఇంటి తాళం పగలగొట్టి ఉండటం గమనించి లబోదిబోమంటూ ఇంట్లోకి వెళ్లి చూడగా ఇనుప బీరువా తాళాలు కూడా పగలకొట్టి వస్తువులు బీరలు చిందరవందరగా పడేసి ఉన్నాయి. దీంతో ఇంట్లో దొంగతనం జరిగిందనే విషయం అర్థమై వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారం, 35 తులాల వెండి వస్తువులు 1, 30,000 నగదు చోరీకి గురైనట్లు బాధితురాలు సైదమ్మ తెలిపారు. బంగారం, వెండి ధరలు ఆకాశానందుతున్న ప్రస్తుత సమయంలో దొంగతనాలు పెరిగే అవకాశం ఉందని గ్రామాల్లో నిత్యం చర్చించుకుంటూనే ఉన్నారు. తాళాలు వేసి ఉన్న ఇండ్లు లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడేందుకు పరిస్థితులు తయారయ్యాయి. జరిగిన సంఘటన తెలిసిన వెంటనే నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, గరిడేపల్లి ఏఎస్ఐ జగన్మోహన్ అప్పన్నపేట గ్రామానికి చేరుకొని దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. బాధితురాలి నుంచి వివరాలను సేకరించి విచారణ చేపట్టారు.

## సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 2, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ పట్ట ణ పరిధిలో గల ఫణిగిరి రామ స్వామి గుట్ట వద్ద 2160 ఇందిర మ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. సోమవారం రామస్వామి గుట్ట వద్ద ఇందిర మ్మ ఇండ్ల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిర మ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇందుకోసం ఎక్కువ మంది లేబ ర్ ను తీసుకొని పనులు పూర్తి చేసి మార్చి మొదటి వారంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదుగా లబ్దిదారులకు అందిం చడానికి ఏర్పాట్లు సిద్ధం చేయా లని అన్నారు. పెండింగ్ లో ఉన్న అంతర్గత రోడ్లు, డ్రైనే జీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, పరిసరాలలో మొక్క లు నాటడం, పెయింటింగ్ పనులు, స్ట్రీట్ లైట్స్ బిగించే అన్ని పను లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి సిద్దార్థ, మిషన్ భగీరథ ఈ ఈ కరుణాకర్ రెడ్డి, హార్టికల్చర్ పిడి నాగయ్య, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉరుమడ్ల జడ్పీహెచ్ఎస్‌లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**చిట్యాల రూరల్, మార్చి 02, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఒక్కరోజు హెచ్ఎంగా ఇతర ఉన్నతాధి కారులుగా, ప్రజాప్రతినిధులుగా పాఠశాల నిర్వహణను పర్య వేక్షించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తోటి విద్యార్థులకు తమ తమ సబ్జెక్టులు చక్కగా బోధించి మైమరిపించారు. ప్రధానోపాధ్యాయులుగా వి. హర్షిత, సీఎంగా శివ, డిప్యూటీ సీఎంగా నవదీప్, కలెక్టర్ గా సౌమ్య, జాయింట్ కలెక్టర్ గా అలేఖ్య, ఎమ్మెల్యేలుగా భాను, విగ్నేష్, డీఈవోగా సంగీత, ఎంఈవోగా యశ్వంత్ తోపాటు పలువురు ఉపాధ్యాయులుగా వారి వారి పాత్రలను అద్భుతంగా పోషించారు. ఈసందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోధనం వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయుల చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిత్యం ఉదయం, సాయంత్రం అల్పాహారం సమకూర్చినందుకు గానూ రిటైర్డ్ రికార్డ్ అసిస్టెంట్ టీపీవల్ నాగలక్ష్మిని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ లతీఫ్, స్వామి, నాగయ్య, వరుణ, కృష్ణమూర్తి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీన్నీరు మల్లికార్జున్ కు సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 2, ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ గా 699 ఓట్ల మెజార్టీతో గెలు పొంది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో మున్సిపల్ వైస్ చైర్మన్ గా నియమించ బడిన తన్నీరు మల్లికార్జున్ రావు ను సోమ వారం హుజూర్ నగర్ నియోజ కవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు, మఠంపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్లు గజమాల శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్ష లు తెలిపారు. ఈ కార్యక్రమం లో యాతవాకిళ్ళ మాజీ సర్పం చ్ బుడిగ కాశయ్య గ్రామ ఉప సర్పంచ్ బొమ్మ కంటి బాలనాగ య్య వార్డు మెంబర్స్ కుక్కల పెద్ద సైదులు, మాలోతు బాలు నాయక్, మాలోత్ వినోద్ నాయక్ యువ నాయకుడు జక్కుల గురువయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి మాజీ జెడ్పీటిసి తరాల బలరామ్ విరాళం

**కట్టంగూర్, మార్చి 2, ప్రభాతవార్త,** మండలంలోని కలిమెర గ్రామంలో పునర్నిర్మాణమవుతున్న శ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి కట్టంగూర్ మాజీ జెడ్పీటిసి తరాల బలరామ్ రూ. 10వేల 116లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తమవంతు సహకారం అందించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఆంజనేయస్వామి గుడి నిర్మాణం లో భాగంగా దుగునవెల్లి గ్రామస్తులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు రాజేశ్వరి రూ. 5,116లు, దుగున వెల్లి సర్పంచ్ మల్లెబోయిన యాదయ్య రేణుక రూ.5,116లు, వేములకొండ లింగయ్య శంకరమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు వేములకొండ వెంకటేశ్వర్లు నాగమణి రూ.5,116లు, తూర్పు బాయిగూడెం వాస్తవ్యులు నల్లమల అంజయ్య లక్ష్మమ్మ రూ. 5,116లు విరాళంగా అందించారు. విరాళాల సేకరణలో తోటకూరి యాదయ్య, ఖమ్మంపాటి యాదయ్య,నాగోజు వెంకటాచారి, గద్దపాటి జలంధర్, తండు గిరిబాబుగౌడ్, గాదగోని రామలింగయ్య, కత్తుల యాదగిరి, పూదుటి నరహరి, కత్తుల నర్సింహ ఆర్టీసీ, పూదుటి ఆనంద్, ముస్కు శంకర్, గద్దపాటి వెంకన్న, గద్దపాటి వీరయ్య, కుంచం నరసింహ (డోజర్, కత్తుల నాగయ్య పాల్గొన్నారు.



# మోక్షం ఎప్పుడో

**శంకుస్థాపనతోనే ఆగిపోయిన రహదారి పనులు**

**శిలాఫలకాలు మెరిసినా.. రహదారి మాత్రం గుంతల గర్భంలో!**

**రెండేళ్లుగా శిలాఫలకాలకే పరిమితమైన రహదారి నిర్మాణం**

**అంబులెన్స్ కే అడ్డుకట్ట..ప్రమాదాలకు నిలయంగా మారిన మార్గం**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

అడ్డగూడూరు. మార్చి 2 ప్రభాత వార్త

:ఎన్నికలకు ముందు అభివృద్ధి పేరుతో హడావిడిగా శంకుస్థాపనలు చేసి, తర్వాత పనులను గాలికి వదిలేయడం అధికార యంత్రాంగం నిరక్ష్యాన్లికి నిదర్శనంగా నిలుస్తోంది. మండల కేంద్రం మీదుగా వెళ్లే మానాయికుంట – చౌల్లరామారం ప్రధాన రహదారి పనులు రెండేళ్లుగా ప్రారంభం కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శిలాఫలకాలు మాత్రమే మిగిలి, రహదారి మాత్రం గుంతలమయంగా మారి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది.ఈ రహదారి నిర్మాణానికి రెండేళ్ల క్రితం ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా శంకుస్థాపన చేశారు. అయితే ఆ తరువాత పనుల పురోగతి పూర్తిగా నిలిచిపోయింది. నిధులు మంజూరయ్యాయా? టెండర్లు పూర్తయ్యాయా? పనులు ఎందుకు ప్రారంభం కాలేదు? అనే ప్రశ్నలకు ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.ప్రస్తుతం ఈ రహదారి ఆతుకుల బొంతలా



మారి, పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా తయారైంది. ప్రతిరోజూ వందలాది వాహనాలు, పాఠశాల బస్సులు, అత్యవసర సేవల వాహనాలు ఈ మార్గం మీదుగా ప్రయాణిస్తున్నప్పటికీ, అధికారులు పట్టించుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. వర్షాకాలంలో గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు మరింత పెరుగుతున్నాయి.ముఖ్యంగా మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ లు కూడా వేగంగా చేరుకోలేని పరిస్థితి నెలకొంది. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం నిరక్ష్యాన్లికి పరాకాష్టగా మారిందని గ్రామస్తులు మండిపడుతున్నారు.ప్రజల అవసరాలను పక్కనబెట్టి కేవలం శంకుస్థాపనలకే పరిమితమైన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలను మోసం చేస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మానాయికుంట – చౌల్లరామారం రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్ల నిర్వాణ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

రబీ 2025-26 వరి ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై సమగ్రంగా చర్చించారు.రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సి న పరిస్థితి రాకుండా టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ధాన్యం సేకరణ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే ముందు ఎత్తు-పల్లాలను సరిచూసి, నీరు నిల్వ ఉండని ప్రదేశాల్లోనే కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా తూకపు యంత్రాలు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్ షీట్లు, గన్నీ సంచులు సమృద్ధిగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రతి కేంద్రానికి కనీసం 50 టార్పాలిన్ షీట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు, సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలు వంటి



సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు.అదేవిధంగా, అన్ని కొనుగోలు కేంద్రాలు మార్చి 15లోగా తూకపు యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలను సంబంధిత అధికారులతో ధృవీకరించుకోవాలని హెచ్చరించారు. నిరక్ష ్యం చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి ,పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణ ,జిల్లా సహకార అధికారి మురళి రమణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణారెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# హరిత రిసార్ట్‌లో కాంగ్రెస్‌కు రాహుల్ దిశానిర్దేశం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

వికారాబాద్‌లోని హరిత రిసార్ట్ వేదికగా నిర్వహించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తమ కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులు రాహుల్ గాంధీతో కలిసి గుర్తుగా ఫోటోలు దిగారు. ఈ భేటీ ఆప్యాయ వాతావరణంలో




కొనసాగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, భవిష్యత్ రాజకీయ పరిణామాలకు అనుగుణంగా పార్టీని సన్నద్ధం చేయడం, ప్రజా సేవలో నాయకుల పాత్రను మరింత విస్తరించడం వంటి అంశాలపై విస్తృత చర్చలు జరిగినట్లు సమాచారం

# మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

**సూర్యాపేట, మార్చి02, ప్రభాతవార్త:**

మైనర్లు వాహనాలు నడపడంప్రాణాలకే,ప్రమాదకరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఈరోజు సాయంత్రం 60 ఫీట్ల రోడ్డులో సాయంత్రం నిర్వహించిన మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్‌లో ఆయన మాట్లాడారు.పట్టుబడిన మైనర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించారు. ఇకపై ప్రతి రోజు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని, లైసెన్స్ లేని మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానాతో పాటు తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు. పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**.మోత్కూరు, మార్చి 02 ప్రభాతవార్త;**

బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్థానిక తహసిల్దార్ జ్యోతి అన్నారు. యాక్సెస్ టు జస్టిస్ వారి సౌజన్యంతో, స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం నిర్వహిస్తున్న ప్రచార రథం సోమవారం మోత్కూరు మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి పాల్గొని మాట్లాడారు.సమాజంలో ఇంకా కొన్నిచోట్ల కొనసాగుతున్న బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. తెలిపారు.సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్యతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**మోతె, మార్చి 2 ప్రభాతవార్త**



మోతె మండలంలోని ఉర్లుగొండ శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఆలయం బ్రహ్మోత్స వాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు ఉత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ చైర్మన్ కొండపల్లి వెంకట లక్షి ్మ నరసింహ రెడ్డి తెలిపారు.3వ తేదీ తెల్లవారుజామున తిరుకళ్యాణ మహోత్స వంతో బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. 4వ తేదీ అశ్వవాహనం ఊరేగింపు అన్నారిగూడెం గ్రామం లో, 5వ తేదీ గరుడసేవ ఉర్లుగొండ గ్రామం లో, 6వ తేదీ హనుమంతుని సేవ సర్వారం గ్రామంలో ,7వ తేదీన శేషవాహనం ఊరేగింపు కరక్కాయలగూడెం గ్రామం లో జరుగనుంది.8వ తేదీ గాందోలీ ఉత్స వం, జాతరతో బ్రహ్మోత్స వాలు ముగియనున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ చైర్మన్ కోరారు

# నేడు శివపార్వతుల కళ్యాణం



**మోత్కూరు, మార్చి 02 ప్రభాతవార్త;**

మహాశివరాత్రి సందర్భంగా సాధారణంగా శివాలయాల్లో శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అయితే మోత్కూరులోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాత్రం భిన్నమైన సంప్రదాయం కొనసాగుతోంది. ఇక్కడ అర్ధరాత్రి కామదహనం నిర్వహించి, తెల్లవారితే శివపార్వతుల కళ్యాణ మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించడం ప్రత్యేకతగా నిలుస్తోంది.పురాణ ఇతిహాసాల ప్రకారం మన్మథుడు శివుని తపస్సు ను భంగం చేయాలనే ఉద్దేశంతో పుష్పబాణం సంధించగా, ఆగ్రహించిన పరమేశ్వరుడు మూడో కన్ను తెరిచి మన్మథుణ్ని భస్మం చేశాడు. ఈ సంఘటనకు స్మారకంగా కామదహనం నిర్వహించడం శైవ సంప్రదాయంలో ప్రాచుర్యం పొందింది.మోత్కూరులో అర్ధరాత్రి వేళ భక్తుల సమక్షంలో కామదహనం నిర్వహిస్తారు. స్వామివారు పార్వతీదేవి సమేతంగా ఆలయం నుండి బయలుదేరి కామదహనాన్ని దర్శించుకొని తిరిగి ఆలయానికి చేరుకుంటారు. కామదహనం ద్వారా అహంకారం, కామం, క్రోధం వంటి దోషాలు దహించబడతాయనే ఆధ్యాత్మిక భావనను భక్తులు వ్యక్తం చేస్తున్నారు.కామదహనం అనంతరం తెల్లవారితే శివపార్వతుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేక ఆచారంగా నిలిచింది. రాత్రి దహనంతో ఆత్మశుద్ధి, ఉదయం కళ్యాణంతో శుభారంభం అనే సందేశాన్ని ఈ వేడుక ప్రతిబింబిస్తోందని ఆలయ అధికారులు తెలిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అర్ధరాత్రి కామదహనం, తెల్లవారిన తరువాత జరిగే శివపార్వతుల కళ్యాణాన్ని దర్శించుకొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు. ఈ ప్రత్యేక సంప్రదాయం మోత్కూరు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తోంది.

# షార్ట్ సర్క్యూట్ తో పాన్ షాప్ దగ్ధం

**సూర్యాపేట టౌన్, మార్చి 02, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల విజేత పాన్ షాప్, జనరల్ స్టోర్ దగ్ధం..తెల్లవారుజామున 4 గంటల సమయంలో మంటలు, పొగ రావడంతో గమనించిన స్థానికులు..వెంటనే సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని మంటలు అదుపుచేసిన ఫైర్ సిబ్బంది..అప్పటికే పూర్తిగా దగ్ధమైన ఫర్నిచర్, సామాను..షాట్ సర్క్యూట్ కారణమై ఉండవచ్చంటున్న స్థానికులు, యజమాని..సుమారు రరూ. 5 లక్షల విలువైన సామాను, ఫర్నిచర్, 35 వేలు నగదు ఉన్నట్లు బాధితులు శ్రీశైలం కన్నీటి పర్వతం అయ్యాడు సర్వస్వం కోల్పోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు...

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణి



**కొండమల్లేపల్లి, మార్చి2, ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ సంయుక్తంగా కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో,హెచ్ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి మార్కులు తెచుకోవాలని,పాఠశాలకు పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు.పాలిటెక్నిక్,టిఎస్ ఆర్జెసీ,త్రిబుల్ ఐటీలలో సీట్లు తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి మారం వెంకటేశ్వర్లు,కోశాధికారి మిర్యాల నగేష్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు సముద్రాల స్వప్న,కోశాధికారి దొడ్డి రమ,నగేష్,శ్రీనివాస్,శ్రీధర్ ,తిరుపతయ్య,మధు,స్వప్న,రత్నకుమారి,జయశ్రీ,ఉదయశ్రీ,లక్ష్మి ,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి,కట్టబోయిన శ్రీనివాస్,అశోక్,సరస్వతి, నీరజ,శోభారాణి,జాన్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



**నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త :**

మండలంలోని సిరిపురం గ్రామంలో ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పూర్వ విద్యార్థి కొత్తపల్లి అజయ్ సోమవారం పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. దాత అజయ్ ను అభినందించారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యావేత్త మంజుల రెడ్డికి డాక్టరేట్ ప్రధానం..

**మహాదేవపూర్, మార్చి 2, ప్రభాతవార్త**

విద్యా రంగంలో విశేష కృషి చేసినందుకు గాను, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని రైసింగ్ స్టార్ హై స్కూల్ కరెస్పాండెంట్ మంజుల రెడ్డిని అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం వరించింది. తమిళనాడు రాజధాని చెన్నైలో నిర్వహించిన ఇంటర్నేషనల్ తమిళ్ కల్చరల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆమెకు డాక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో రిటైర్డ్ సివిల్ జడ్జి డాక్టర్ వెంకటేశన్, డాక్టర్ నిరోషా, యూనివర్సిటీ ఛాన్సెలర్ డాక్టర్ నాగరాజన్, మరియు డైరెక్టర్ ఆఫ్ లీగల్ అడ్వైజర్ బోర్డు వైస్ ఛాన్సెలర్ డాక్టర్ మణికండ రాజా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యా రంగంలో మంజుల రెడ్డి అందిస్తున్న సేవలను కొనియాడుతూ, అతిథుల చేతుల మీదుగా ఆమెకు డాక్టరేట్ పట్టాను అందజేశారు. గతంలో కూడా మంజుల రెడ్డి విద్య మరియు సామాజిక రంగాల్లో చేసిన కృషికి అనేక అవార్డులు అందుకున్నారు. వాటిలో ముఖ్యంగా సావిత్రి బాయి పూలే అవార్డు, నంది అవార్డు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు వంటి ప్రశంసలు పొందారు. తాజాగా అంతర్జాతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ లభించడం పట్ల మహాదేవపూర్ మండల ప్రజలు, తోటి విద్యావేత్తలు, మరియు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తానని ఈ సందర్భంగా మంజుల రెడ్డి పేర్కొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం కరపత్రం ఆవిష్కరణ



**మునగాల ,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామములో ఫిబ్రవరి 4న బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ గ్రామ పంచాయతీ పాలకవర్గం. ఆధ్వర్యం లో యశోద హాస్పిటల్స్ మలక పేట్ వారి సహకారంతో జరిగే ఉచిత మెగా వైద్యశిబిరం కరపత్రాలను సోమవారం ఆ గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా డీపీవో యాదగిరి మాట్లాడుతూ నర్సింహాపురం గ్రామ పంచాయతీ పరిసర గ్రామాల ప్రజలుఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, పేద ప్రజల కోసంవివిధరకాల గుండె పరీక్షల ను అనుభవజ్ఞులైన డాక్టర్ల చే ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించడంఅభినందనీయమని ప్రతి గ్రామం లోసర్పంచ్ లు గ్రామ అభివృద్ధితో పాటు ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీవో నరేష్, మునగాల మండల సర్పంచ్ ల ఫోరంఅధ్యక్షులు అమరబోయినమట్టయ్య, గౌరవ అధ్యక్షులు సుంకర పిచ్చయ్య, ఉపాధ్యక్షులుచల్లా గురవయ్య సర్పంచ్ లునల్లపాటి ప్రమీల, కొలిశెట్టి రాంబాయమ్మ,విలాసకవి వసుంధర . బొబ్బిలి లావణ్య. రాములమ్మ. వెంకటాద్రి. సురేందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దాసు స్ఫూర్తిదాయకం



**అనంతగిరి మార్చి 02 ప్రభాత వార్త:**

కాంగ్రెస్ వాదులకు సూరేపల్లి దాసు స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి అన్నారు.మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఇటీవల చనిపోయిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూరేపల్లి దాసు దశదిన కర్మలో పాల్గొని దాసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.భవిష్యత్ తరాలకు దాసు స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతారని పేర్కొన్నారు.పార్టీపై మమకారంతో జీవిత కాలం కాంగ్రెస్ కండువా భుజాన వేసుకుని నికసైన కాంగ్రెస్ వాదిగా జీవించాడని అన్నారు.అవసరాల కోసం పార్టీలు మారుతున్న నేటి కాలంలో పేద వాడిగా ఉన్నప్పటికీ పార్టీకి అనేక సేవలు చేశాడని కొనియాడారు.ప్రతి కార్యకర్త దాసు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పార్టీకి కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డా.కోటేశ్వరరావు, చిలకమూడి శ్రీనివాసరావు,బోడపూడి లక్ష్మీనారాయణ,రామినేని శ్రీను,కీత లక్ష్మీనారాయణ,మీసాల రాజేష్,మీసాల నరేష్,బచ్చయ్య పాల్గొన్నారు.

## అంకుషాపూర్‌లో శ్రీపాదరావు జయంతి వేడుకలు

**...కాటారం, మార్చి 2, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు సోమవారం అంకుసాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సోదరి కల్పన దేవయ్య, ఉపసర్పంచ్ కర్కా ఉమశంకర్, మరియు పంచాయతీ కార్యదర్శి రాకేష్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఆయన ఆశయాలను స్మరించుకుంటూ ముందుకు సాగడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



**తుర్కపల్లి, మార్చి 2 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు .ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు ప్రారంభించారు .ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు ,కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు వరిబీజం ,గడ్డలు, కణతులు, థైరాయిడ్ ,గర్భసంచికి సంబంధించిన సమస్యలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చర్మ సమస్యలు మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధులు ,నరాల సంబంధిత వ్యాధులకు పరీక్షల నిర్వహించి మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండబోయిన శ్రీశైలం ,వార్డు సభ్యులు కాశ బోయిన కనకమ్మ ,పుట్ట గీత, నారం కృష్ణవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శి బాలరాజు, హాస్పిటల్ డాక్టర్లు ,సిబ్బంది పాల్గొన్నారు

## దూది వెంకటాపురం లో స్వపరిపాలన దినోత్సవం



**రాజపేట మార్చి 2: ప్రభాతవార్త**

మండలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దూది వెంకటాపురంలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరోజు పరిపాలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ కీలక పదవులను స్వీకరించి విధులను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలిగా జి. తేజస్విని, ఎంపీగా వై. వర్షిత్, కలెక్టర్‌గా ఏ. ప్రణీత్, డీఈఓగా మహాలక్ష్మి, ఎమ్మెల్యేగా వి. సంజయ్, జెడ్పీటీసీగా మదార్ గౌడ్, సర్పంచ్‌గా జి. మణికంఠ, ఎంఈఓగా బి. సంజన, ఏపీసీ చైర్మన్‌గా ఎన్. నిధి బాధ్యతలు నిర్వర్తించారు.

## యదాద్రి లో వైభవంగా వసతోత్సవం

**యాదగిరిగుట్ట మార్చ్ 02, (ప్రభాతావార్త ):**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసిం హ స్వామి దేవస్థానం లో స్వామి అమ్మవార్లకు అంగరంగ వైభవంగా వసంతోత్సవాన్ని నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కు హోళి పండుగను పురస్కరించుకొని ఆరోగ్యానికి హాని చేసే రసాయనాలు కలిపినా రంగులు కాకుండా ప్రకృతి పరంగా లభించే రంగులను మాత్రమే ఉపయోగించి హోళి ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఆలయంలోని స్వామి అమవార్లను ప్రత్యేక గరుడ వాహన సేవలో అధిష్టింప జేసీ వసంతోత్సవాన్ని జరుపుకుంటూ స్వామి అమ్మవార్ల సేవను ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగించారు. ఒకరిపై ఒకరు రంగులను చల్లుకుంటూ ఆనందోత్సాహల మధ్య వసంతోత్సవాన్ని జరుపుకున్నారు. ఆలయ అర్చకులు, స్థానికులు, భక్తులు, యువకులు, మహిళ లు ఉత్సాహంగా పాల్గొని కేరింతలతో, డాన్స్ లు చేసుకుంటూ ఈ ఉత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రా చార్యులు, శ్రీధరాచార్యులు, శ్రీనాథా చార్యులు, ఆలయ అధికారులు ఏఈఓ రఘు, సీతారామాచారీ, చంద్రమోళి, పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

నేరేడుచర్లమార్చి 2 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం రోళ్లవారిగూడెంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఆ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, గ్రామ సర్పంచ్ బానోతు విజయ ప్రారంభించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి వైద్యురాలు బంగారు స్వాతి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ల అద్దాలను ఉచితంగా అందజేయడంతో పాటు శస్త్ర చికిత్సలు కూడా చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చల్లా ప్రభాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గంధం శావయ్య, కార్తీక్ రెడిడ, గిరిబాబు, ప్రభాకర్ రెడ్డి, శివారెడ్డి, నాగు, వైద్య, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఆలయ ట్రస్టు బోర్డుల్లో దళితులకు ప్రాతినిధ్యం కల్పించాలి

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 02



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని ప్రముఖ దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో దళితులకు చైర్మన్ పదవులతో పాటు సభ్యులుగా అవకాశం కల్పించాలని భీమ్ ఆర్మీ డిమాండ్ చేసింది. పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం,శ్రీ వారిజల వేణుగోపాల స్వామి ఆలయం, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాల పాలక మండళ్లలో ఎస్సీ, ఎస్టి వర్గాలకు చైర్మన్ మరియు సభ్యులుగా ప్రాతినిధ్యం ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ అధ్యక్షులు వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ, నార్కట్‌పల్లి పట్టణంలోని వివిధ దేవాలయాల్లో గత 3-4 దశాబ్దాలుగా ఒక్క దళితుడికీ చైర్మన్‌గా అవకాశం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో ఒకటి రెండు దేవాలయాల్లో ధర్మకర్తలుగా ఒకరు లేదా ఇద్దరికి అవకాశం ఇచ్చినా, ప్రస్తుతం ఆ అవకాశమూ లేకుండా చేశారని తెలిపారు. దళితులపై ఇలాంటి వివక్ష కొనసాగించడం సరికాదని, సమాన హక్కులు కల్పిస్తూ ట్రస్టు బోర్డుల్లో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొల్పాలంటే అన్ని వర్గాలకు సముచిత అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## మా ఊరి జాతర"కథ, నిర్మాత జన్మదిన వేడుకల్లో హీరో సుమన్ తల్వార్...

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 02

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన"మా ఊరి జాతర"కథ,నిర్మాత పురం సంతోష్ కుమార్ జన్మదినం సందర్భంగా మిర్యాలగూడలోనజరిగిన వేడుకలలో సినీ హీరో,నిర్మాత సుమన్ తల్వార్ ముఖ్య అతిథిగా విచ్చేసి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి సంతోష్ కుమార్ మరియు ఆయన టీమ్ సభ్యులకు తినిపించారు. ఈ సందర్భంగా హీరో సుమన్ తల్వార్ మాట్లాడుతూ సంతోష్ కుమార్ పీవీసి బ్యానర్ లో వస్తున్నా చిత్రం "మా ఊరి జాతర"ఆగస్టు 22 న విడుదల సందర్భంగా సినిమా విజయవంతం కావాలని ఆశీస్సులు అందించారు. జన్మదిన వేడుకల్లో గ్రాఫిక్స్ వెంకన్న, ఫిల్మ్ మేకప్ డిజైనర్ సాయిభాను,విలన్ ఆర్టిస్టు కాసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే అధికారులు, ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల రూరల్, మార్చ్ 02, ప్రభాతవార్త :



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. యాదయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా అనుకరించి ఆకట్టుకున్నారు. తరగతులను పర్యవేక్షించి పరిశీలించారు. అదేవిధంగా పలువురు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠశాల బాధ్యతలు నిర్వర్తించారు. తమ పిల్లలను చూసిన తల్లిదండ్రులు సంబురపడ్డారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లి భవాని, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ జాల యాదగిరి, ఉపాధ్యాయులు ఆనంద్, సూర్యప్రకాశ్, నీరజ, చంద్రయ్య, అనీస్ ఫాతిమా సుల్తానా, నరసింహ, తయాబాస్ సుల్తానా, పెంటయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు పసర ఎస్. ఐ. తాజుద్దీన్

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండల ప్రజలు ఎవ్వరికి ఏలాంటి ఇబ్బందులకు తలెత్తకుండా ప్రశాంతంగా రంగుల పండగ హోలీని జరుపుకోవాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. సోమవారం ఎస్ ఐ తాజుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ, మండల ప్రజానీకానికి రంగుల పండగ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనందోత్సాహాల మధ్య ఎవరికి ఇబ్బంది తలెత్తకుండా రంగుల పండుగను నిర్వహించు కోవాలని సూచించారు. మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది కలిగించడం ఈత రాకపోయినా కాలువలు చెరువుల్లో ఈతలకు వెళ్లడం ప్రమాదకరమని అన్నారు. శృతి మించి ఎవరైనా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చట్ట పరిధిలో లోబడి రంగుల పండుగను ఎంజాయ్ చేయాలని మరో మారు సూచించారు. అతిగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. చివరగా మరో మారు రంగుల పండుగ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నా గుండె శ్వాస నువ్వే నాన్న" పాటకు ఘన ప్రోత్సాహం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 02

నార్కెట్‌పల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బిళ్ళకంటి శ్రీకాంత్ గారు ఈరోజు"నా గుండె శ్వాస నువ్వే నాన్న" అనే భావోద్వేగభరితమైన పాటను ప్రమోట్ చేయడం ఎంతో ఆనందంగా ఉందని గీత రచయిత యాదగిరి తెలిపారు. సోమవారం శ్రీకాంత్ని శాల్వాలతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, రచయిత యాదగిరి తండ్రి ప్రేమను హృదయాన్ని హత్తుకునేలా అద్భుతంగా పదబంధాల్లో ఆవిష్కరించారని కొనియాడారు. ఈ పాట ప్రతి ఒక్కరి మనసును తాకే విధంగా రూపొందించిందని, అందరూ తప్పక వినాలని కోరారు. ఈ పాటను సినీ ప్రముఖులు తనికెళ్ల భరణి గారు మరియు శ్రీకాంత్ అధికారికంగా విడుదల చేయడం విశేషం. మధుర గీతాలు369 యూట్యూబ్ ఛానల్‌లో ఈ పాటను వీక్షించి, లైక్ చేసి, షేర్ చేసి, సబ్స్క్రైబ్ చేయాలని ఆయన అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ఈ హృద్యమైన గీతం ప్రతి ఒక్కరినీ నాన్న ప్రేమను స్మరించుకునేలా చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## 5వ బెటాలియన్‌లో శ్రీపాదరావు జయంతి వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని చల్వాయి గ్రామంలో తెలంగాణ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో సోమవారం దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవలో చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన ఆదర్శాలు, విలువలు మరియు ప్రజాసేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అధికారులు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడని, ఆయన ఆశయాలను అందరూ తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో బెటాలియన్‌కు చెందిన అదనపు కమాండెంట్ సీతారాం, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్, ఆర్ ఐ లు స్వామి, శ్రీనివాసచారి, సాయిబాబు, వెంకటేశ్వర్లు, అధికారులు, జవాన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొని శ్రీ దుడిల్ల శ్రీపాదరావు కి ఘన నివాళులు అర్పించారు.

## దళిత మహాసభను విజయవంతం చేయండి..

మార్చి 18 న మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆవిర్భావ దినోత్సవం

.. ఎంహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నం గోపి



**వెంకటాపురం ప్రభాతవార్త** మాదిగ హక్కుల పరిరక్షణ సమితి మార్చి 18 న ఆవిర్భావ దినోత్సవం హన్మకొండలో జరిగే దళిత మహాసభను విజయవంతం చేయాలని ఎంహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నం గోపి పిలుపునిచ్చారు. సోమవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహ ఆవరణలో దళిత మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ లకు 20శాతం రిజర్వేషన్ పెంచి జనాభా దామాషా ప్రకారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ను మూడు భాగాలుగా విభజించి తక్షణమే చైర్మన్ లను నియమించాలన్నారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులకు రూ.12లక్షల ఆర్థికసాయం ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 18న నిర్వహించే ఆవిర్భావ సభకు ములుగు జిల్లాలోని మాదిగలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు వేల్పుల రామ్ కుమార్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి సంతోష్,ప్రధాన కార్యదర్శి మంద రాకేష్,నాయకులు వేల్పు నవీన్,వేల్పుల కిరణ్,ధృవకుమార్,,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తా

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్ పల్లి పట్టణంలోని ప్రతి వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిని కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ ను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.